teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 150 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 25 సెప్టెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## పార్టీ ఫిరాయింపుల మీద స్పీకర్ సంచలన వ్యాఖ్యలు

**రాజకీయాల్లో అదంతా కామన్ అన్నట్లు సమాచారం**



హైదరాబాద్, సెప్టెంబర్ 24 (టతీన్మార్ న్యూస్): పార్టీ ఫిరాయింపుల మీద స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో అదంతా కామన్ అని కొట్టిపడేశారు. ఎన్నికల్లో గెలిచిన నేతలు ఫిరాయింపులకు పాల్పడటం బీఆర్ఎస్ హయాం నుండి జరుగుతూ వస్తున్నదే అన్నారు అన్నట్లు సమాచారం. కొత్తగా జరిగితే ఆశ్చర్యపోవాలి, చర్చించాలి గాని ఎప్పటి నుండో జరుగుతున్న వ్యవహారానికి అంత ప్రాముఖ్యం ఇవ్వాల్సిన పని లేదని స్పీకర్ వ్యాఖ్యానించారు. కాగా బీఆర్ఎస్ పార్టీ బీ-ఫామ్ మీద గెలిచి, కాంగ్రెస్ లోకి వెళ్ళిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై చర్యలు తీసుకోవాలని గులాబి నేతలు

మిగతా 2 లో



## ప్రారంభమైన పొగాకు రహిత యువత ప్రచారం 2.0

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ మంగళవారం న్యూ ఢిల్లీలో పొగాకు రహిత యువజన ప్రచారం 2.0ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాదవ్ మాట్లాడుతూ ఈ ప్రచారం ద్వారా పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో

మిగతా 2 లో




## ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి ఇంటిని సర్వే చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు ఆయన జిల్లా

మిగతా 2 లో




# భూమాత పోర్టల్‌తో ధరణి కష్టాలకు చెక్

**అప్లికేషన్‌తిరస్కరణకు గురైతే అప్పిలేట్ అవకాశం**

**వచ్చే అసెంబ్లీ సెషన్స్‌లో కొత్త ఆర్వోఆర్ - 2024 చట్టం**

**కొత్త రెవెన్యూ ముసాయిదాకు తుది మెరుగులు**



**ధరణి కష్టాలకు చెక్ పెట్టేలా అన్ని రకాల భూ సమస్యలకు ఒకే మాడ్యూల్‌తో పరిష్కారం చూపాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. కొత్త రెవెన్యూ చట్టం (ఆర్వోఆర్-2024) పై అందరి నుంచి ఇప్పటికే అభిప్రాయాలు సేకరించిన ప్రభుత్వం, ముసాయిదాకు తుది మెరుగులు దిద్దుతున్నది.**

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): వచ్చిన విలువైన సూచనలను చట్టం వచ్చిన తర్వాత ఇవ్వనున్న మార్గదర్శకాల్లో పొందుపర్చాలని నిర్ణయించింది. అదే సమయంలో ఇప్పుడున్న ధరణి పోర్టల్ పేరును మార్చి నిర్వహణను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోనున్నది. ఈ ప్రక్రియను త్వరలోనే పూర్తి

మిగతా 2 లో




## అక్టోబర్ 15 నుంచి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపిక ప్రక్రియ

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటన**



**రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హుల ఎంపిక ప్రక్రియను అక్టోబర్ 15 నుంచి ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భద్రాద్రి జిల్లా ఇల్లందులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంగళవారం ఆయన పాల్గొన్నారు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన విధివిధానాలు వారం రోజుల్లో రూపొందిస్తామన్నారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులకు అందించే విషయం పైన త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇదిలా ఉండగా ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని

మిగతా 2 లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ టీమ్‌తో విచారణ

**కోర్టు పరిధిలో ఉన్నందున విషయంపై కామెంట్ చేయలేం**

**డీజీపీ జితేందర్ వాఖ్యలు**




.. వివరాలు 2లో

## డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు కల్పనకు ప్రభుత్వం నిర్ణయం



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఈ ఏడాది డిగ్రీ, ఇంజనీరింగ్ లో చేరిన విద్యార్థులకు బ్యాంకింగ్ ఫైనాన్స్ ఇన్సురెన్స్ రంగంలో ఉ ద్యోగాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. రెగ్యులర్ డిగ్రీతో పాటు మినీ డిగ్రీ కోర్సుగా బీఎఫ్ఎస్ఐ నైపుణ్య శిక్షణను అందించే వినూత్న కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభిస్తోంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తారు. ఉన్నత విద్యామండలి గుర్తించిన 18 ఇంజనీరింగ్ కాలేజీలు, 20 డిగ్రీ కాలేజీల్లో చదువుతున్న 10 వేల మంది విద్యార్థులకు ఈ శిక్షణను

మిగతా 2 లో



## మూసి నది సుందరికీరణ పనులు వేగవంతం

**ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం**

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): మూసి నది సుందరికీరణ ప్రాజెక్టును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులను వేగవంతం చేసింది. ఇప్పటికే మూసీ పరీవాహక ప్రాంతాలను సర్వే చేసిన అధికారులు తాజాగా మూసీపై నిజాం కాలంలో 58 కిలోమీటర్ల పొడవున నిర్మించిన 17 బ్రిడ్జిల పటిష్టతపై పరీక్షలను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దశాబ్ధాల కింద

మిగతా 2 లో

## రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో మంత్రి సీతక్క భేటీ

**ములుగు మున్సిపాలిటి సంబంధిత బిల్లు ఆమోదంకు వినతి**



ములుగు జిల్లా, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క భేటీ అయ్యారు. ములుగు గ్రామ పంచాయతీని మున్సిపాలిటిగా మారుస్తూ అసెంబ్లీ పాస్ చేసిన బిల్లును ఆమోదించాలని వినతి పత్రం సమర్పించారు. మంగళవారం నాడు ఖానాపూర్

మిగతా 2 లో

## రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**తెలంగాణ బీజేపీ డిమాండ్**

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ బీజేపీ కీలక నిర్ణయం నిర్ణయం తీసుకుంది. ఈ నెల 30న రైతు హామీల సాధన కోసం దీక్ష చేపట్టాలని నిర్ణయించింది. ఈ దీక్షలో బీజేపీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు పాల్గొననున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నర

మిగతా 2 లో

## ఓటుకు నోటు విచారణకు నిందితులు డుమ్మా

**నిందితుల గైర్హాజరుపై నాంపల్లి కోర్టు అసహనం వ్యక్తం**

**సెప్టెంబర్ 24న జరిగే విచారణకు మినహాయింపు కోరిన నిందితులు**



.. వివరాలు 2లో



## భూములు, జల వనరుల సంరక్షణకు సర్కార్ యోచన

**హైడ్రా క్లియరెన్స్ కంపల్సరీకి చర్చ**

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ భూములు, జల వనరుల సంరక్షణకు కొత్త విధానం తీసుకురావాలని సర్కారు భావిస్తున్నది. ఇందుకోసం కొత్త నిర్మాణాలన్నింటికీ హైడ్రా క్లియరెన్స్ కంపల్సరీ అనే నిబంధన

మిగతా 2 లో



## అక్టోబర్ 15 నుంచి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపిక ప్రక్రియ

**మొదటి పేజీ తరువాయి**
పాలేరు రిజర్వాయర్ సాగర్ ఎడమ కాలువకు ఎట్టకేలకు మంగళవారం తెల్లవారుజామున అధికారులు నీటిని విడుదల చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీటిని విడుదల చేశారు. అనంతరం రిజర్వాయర్ వద్ద గండిపడ్డ ప్రాంతాలను పరిశీలించారు. సెప్టెంబర్ 1న కురిసిన వర్షాలకు, వరద తాకిడికి కాలువకు గండి పడిన విషయం తెలిసిందే.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ టీమ్‌తో విచారణ

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ టీమ్‌తో విచారణ చేస్తున్నామని, కోర్టు పరిధిలో ఉన్నందున ఈ విషయంపై తాను కామెంట్ చేయలేనని డీజీపీ జితేందర్ అన్నారు. ట్యాపింగ్ కేసుపై మంగళవారం జితేందర్ మీడియాతో మాట్లాడారు. ట్యాపింగ్ కేసు కోర్టు పరిధిలో ఉన్నందున నేను కామెంట్ చేయలేను. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుకు రెడ్ కార్నర్ నోటీసు ఇవ్వడానికి కొంత సమయం పట్టింది. రెడ్ కార్నర్ నోటీసుల కోసం ఇంటర్ పోల్‌కి లేఖ రాశాం. సీబీఐకి రాగానే రెడ్ కార్నర్ నోటీస్ జారీ అవుతుంది అని తెలిపారు.

గణేష్ ఉత్సవాల్లో డీజే సౌండ్స్ ఇబ్బంది పెట్టాయి
డీజీపీ నగరంలో ఇటీవల గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి ఉత్సవాలు విజయవంతంగా పూర్తిచేశామని డీజీపీ జితేందర్ తెలిపారు. పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు, శుభాకాంక్షలు చెప్పారు. నిమజ్జనం కోసం అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేశాయన్నారు. ట్రైనీ ఎస్సైలు, కానిస్టేబుళు 12వేల మంది సిబ్బంది పాల్గొన్నారని చెప్పారు. గణేష్ ఉత్సవాల్లో డీజేల ఏర్పాటు, శబ్ద కాలుష్యం కొంత నగర వాసులను ఇబ్బంది పెట్టిందన్నారు. డీజేల విషయంలో త్వరలో మార్గదర్శకాలు విడుదలచేస్తామని చెప్పారు. వినికిడి సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నందున జాగ్రత్త వహించాలని డీజీపీ సూచించారు.

## మూసి నది సుందరికీరణ పనులు వేగవంతం

**మొదటి పేజీ తరువాయి**
నిర్మించిన ఈ బ్రిడ్జిలు స్ట్రాంగ్‌గా ఉన్నాయా లేవా ఇంకా ఎంత కాలం తట్టుకుని నిలబడగలవు లాంటి అంశాలను పరిశీలించడానికి ప్రభుత్వం ఓ ఏజెన్సీని నియమించింది. ప్రభుత్వం నియమించిన సదరు ఏజెన్సీ మూసీపై నిర్మించిన బ్రిడ్జిల్లో నయాపూల్(పాతది, కొత్తది), పురాణాపూల్(పాతది,కొత్తది), నాగోల్ (ఓల్డ్ అండ్ న్యూ), ఇమ్లిబన్( ఇన్ అండ్ ఔట్), ముస్లింజంగ్(ఓల్డ్ అండ్ న్యూ), టిప్పు ఖాన్(ఓల్డ్ అండ్‌న్యూ), బాపూఘాట్, సాలార్‌జంగ్, అత్తాపూర్, చాదర్‌ఘాట్, గోల్నాక బ్రిడ్జిలను పరిశీలించనుంది. ఈ బ్రిడ్జిలు నిజాం కాలంలో నిర్మించినవి కావడం, చారిత్రక నేపథ్యం ఉండడంతో లోపాలు ఉంటే కూల్చడం కంటే వారసత్వ కట్టడాలుగా భావించి రిపేర్లు చేయడంపైనే దృష్టి సారిస్తోంది ప్రభుత్వం. బ్రిడ్జిల పటిష్టత పరీక్షలు నిర్వహించేందుకు పలు కంపెనీల నుంచి టెండర్లను ఆహ్వానించి ముంబైకి చెందిన స్ట్రక్ట్ వెల్ డిజైనర్స్ అండ్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి బాధ్యతలు అప్పగించారు. ఇందులో భాగంగా బ్రిడ్జిల పటిష్టతను పరిశీలించడానికి సదరు కంపెనీ రీబౌండ్ హ్యామర్ టెస్ట్, గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్, డైనమిక్ లోడ్ టెస్టింగ్స్‌నిర్వహించనున్నది. రెండు నెలల్లో ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వనుంది.

## రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో మంత్రి సీతక్క భేటీ



**మొదటి పేజీ తరువాయి**
ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలసి రాజ్ భవన్ లో గవర్నర్ తో సమావేశమయ్యారు. ములుగు మున్సిపాలిటి అంశంతో పాటు ఆదిలాబాద్ జిల్లాలోని జైనూర్ ఘర్షణ వివరాలను గవర్నర్ కు వివరించారు. ములుగును మున్సిపాలిటీ గా మారుస్తూ 2022 లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసింది. అయితే సాంకేతిక సమస్యలతో ఇప్పటి వరకు ములుగు మున్సిపాలిటికి నోచుకోలేదు. జీహెచ్ఎంసీ చట్ట సవరణల బిల్లులోనే ములుగు మున్సిపాలిటి అంశాన్ని చేర్చారు. జీహెచ్ఎంసీలో కోఆప్షన్ సభ్యుల సంఖ్యలను 5 నుంచి 9 కి పెంచుతు, మైనారటి కోఆప్షన్ సభ్యుల సంఖ్యను 2 నుంచి 5 కు పెంచుతూ చట్టసవరణ చేసారు. అదే బిల్లులో ములుగు మున్సిపాలిటి అంశం ఉండటంతో బిల్లుకు అప్పటి గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ఆమోదం తెలపలేదు. ఆ తర్వాత రాష్ట్రపతి కార్యాలయానికి బిల్లును పంపారు. దీంతో అప్పటి నుంచి బిల్లు పెండింగ్ లోనే ఉండిపోయింది. దీంతో ఆ బిల్లును ఆమోదించేలా చొరవ చూపాలని మంత్రి సీతక్క గవర్నర్ ను విజ్ఞప్తి చేసారు.

## భూములు, జల వనరుల సంరక్షణకు సర్కార్ యోచన

**మొదటి పేజీ తరువాయి**
తీసుకువచ్చే ఆలోచనలో ఉన్నట్లు చర్చ జరుగుతున్నది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో హైడ్రాకు విస్తృతాధికారాలు కల్పిస్తూ జరిగిన నిర్ణయానికి కొనసాగింపుగా చట్ట సవరణ కోసం లా డిపార్టుమెంటులో కసరత్తు జరుగుతున్నది. వివిధ మున్సిపల్, పంచాయతీ శాఖలు భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే ముందే హైడ్రా తన నిర్ణయాన్ని ఆ శాఖలకు అందించనున్నది. అది ఇచ్చే రిపోర్టు ఆధారంగా నిర్మాణాలకు ఈ శాఖలు పర్మిషన్ ఇవ్వనున్నాయి. ఆ దిశగా లీగల్‌పరంగా ముసాయిదా నిబంధనలు రూపొందుతున్నాయి. పూర్తిస్థాయిలో ఎక్సర్‌సైజ్ జరిగిన తర్వాత మరింత క్లారిటీ రానున్నది. ఆర్డినెన్సుగా వస్తుందా? లేక అసెంబ్లీ సెషన్ పెట్టి బిల్లు రూపంలో ప్రభుత్వం తీసుకొస్తుందా? అనేది కూడా రానున్న రోజుల్లో స్పష్టం కానున్నది.

**ముందుగానే నివారణ చర్యలు**
చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లతోపాటు పార్కులు, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి అక్రమంగా కట్టిన కట్టడాలను కూల్చివేస్తున్న హైడ్రా. ఇకపైన వెలిసే కట్టడాల విషయంలో ముందుగానే నివారణ చర్యలు తీసుకునేలా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. హైడ్రాకు విస్తృతాధికారాలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిన నేపథ్యంలో, ఔటర్ రింగు రోడ్డు వరకు దీని పరిధిని ఫిక్స్ చేసిన పరిస్థితుల్లో ప్రస్తుతం జీహెచ్ఎంసీ చట్టానికే సవరణలు చేసి అదనపు అధికారాలను కల్పించాలనుకుంటున్నది. ఈ దిశగానే చట్ట సవరణ కోసం లా డిపార్టుమెంటులో అధికారులు నిర్దిష్టమైన క్లాజులను చేరుస్తున్నారు. అందులో భాగమే ఇక నుంచి కొత్తగా నిర్మాణాల కోసం జీహెచ్ఎంసీకి దరఖాస్తు చేసుకుంటే అది హైడ్రాకు వెళ్లేలా చట్టంలో నిబంధనలు పొందుపరుస్తున్నట్లు తెలిసింది. ఆ స్థలం చెరువులు, కుంటల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఉన్నదో లేదో హైడ్రా నిర్ధారిస్తుంది. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిందో లేదో కూడా తేల్చేస్తుంది. అన్నీ సక్రమంగా ఉన్నట్లయితేనే క్లియరెన్సు ఇచ్చేలా లీగల్ కసరత్తు జరుగుతున్నది. దానికి అనుగుణంగానే పర్మిషన్లు జారీ కానున్నాయి.

**లీగల్ చిక్కులు లేకుండా**
వివిధ విభాగాల సమన్వయంతో హైడ్రా పనిచేయనున్నందున, అదనపు సిబ్బందిని సమకూర్చనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. హైడ్రా విధివిధానాలు, దాని చట్ట పరిధి, సంక్రమించే అధికారాలు ముసాయిదాను ఫైనల్ చేసిన తర్వాత వెల్లడి కానున్నాయి. ఇప్పటికే చెరువులు, కుంటలు, నాలాలు తదితరాలన్నింటి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ వివరాలను హైడ్రా సేకరించింది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలోని ప్రభుత్వ స్థలాలు, పార్కులు తదితరాలపైనా డేటా సిద్ధంగా ఉన్నది. ఇకపైన కొత్తగా కట్టడాలకు సంబంధిత మున్సిపల్, పంచాయతీరాజ్ విభాగాల నుంచి అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటే హైడ్రా దగ్గరకు వెళ్లి క్లియరెన్స్ వచ్చిన తర్వాతనే అనుమతులు జారీ అయ్యే వ్యవస్థ త్వరలో ఉనికిలోకి రాబోతున్నట్లు సచివాలయ వర్గాల సమాచారం. లీగల్ చిక్కులకు తావు లేకుండా, హైకోర్టులో పిటిషన్లు దాఖలై ఇబ్బందులు తలెత్తకుండా లా డిపార్టుమెంటు అన్ని కోణాల నుంచి ఆలోచించి ఆచితూచి అడుగులేస్తున్నది. ఇప్పటివరకు కట్టిన కట్టడాల విషయంలో కబ్జాలు, ఆక్రమణలపై దృష్టి పెడుతూనే ఇక నుంచి కొత్తగా ఉనికిలోకి రానున్న భవనాల నిర్మాణం విషయంలో ముందుగానే నివారణ చర్యలు తీసుకునేలా హైడ్రాకు ప్రభుత్వం దిశానిర్దేశం చేయనున్నది.

# భూమాత పోర్టల్‌తో ధరణి కష్టాలకు చెక్

**మొదటి పేజీ తరువాయి**
చేయాలనుకుంటున్నది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో కొత్త ఆర్వోఆర్-2024 చట్టం రూపంలోకి తీసుకురానున్నట్టు రెవిన్యూ శాఖ వర్గాలు వెల్లడించాయి. భూ సమస్యలకు సులువు పరిష్కారంగా కొత్త ఆర్వోఆర్ ముసాయిదా రెడీ చేస్తున్నది. ధరణి మాడ్యుల్స్, టెక్నికల్ ఇబ్బందులు లేకుండా భూమాత పోర్టల్ తీసుకురానున్నది.
ఇప్పటివరకూ ఒక్కసారి అప్లికేషన్‌తిరస్కరణకు గురైతే అప్పిలేట్ అవకాశం లేకుండా సివిల్‌కోర్టుకు వెళ్లాల్సి ఉంటుంది. అయితే, కొత్త చట్టంలో ఈ విధానానికి చెక్ పెడుతున్నారు. ఈ వ్యవస్థను కూడా ఆన్‌లైన్‌లో చేపట్టాలని భావిస్తున్నది.
ఇప్పటివరకూ ధరణితో ఎదుర్కొన్న ప్రతీ భూసమస్యకు కొత్త ఆర్వోఆర్‌లో సులువైన పరిష్కారం ఉండేలా చూస్తున్నట్టు రెవిన్యూ ప్రిన్సిపల్‌సెక్రెటరీ, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ 'వెలుగు'కు తెలిపారు.

**అప్పిలేట్స్‌తో తప్పనున్న తిప్పలు**

కొత్త ఆర్వోఆర్‌చట్టంలో అప్పిలేట్ వ్యవస్థను తీసుకువస్తున్నారు. ఇప్పుడున్న దాని ప్రకారం ఒక




భూసమస్య రిజెక్ట్ అయితే కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకోవడం తప్ప ఇంకో మార్గం లేకుండా పోయింది. ఒక్క ధరణికి సంబంధించి భూముల సమస్యలపై దాదాపు 3 లక్షల దాకా అన్నిస్థాయి కోర్టుల్లో కేసులు నమోదైనట్టు అధికారులు చెబుతున్నారు.
నెలలు, ఏండ్ల తరబడి ఆర్డర్ కోసం ఎదురుచూడడం, కోర్టు ఫీజులు, అడ్వొకేట్ ఫీజులకు వేలు, లక్షల్లో చెల్లించుకోవడం పేద రైతులకు ఇబ్బందికరంగా మారింది. గత ప్రభుత్వం చేసిన తప్పులకు తాము బలవుతున్నామని ఎన్నోసార్లు రైతులు ఆందోళనకు దిగారు. ఇప్పుడు ఈ సమస్యకు చెక్‌పెట్టేలా కొత్త ముసాయిదాలో ప్రభుత్వం అప్పిలేట్స్ పెట్టింది. తహసీల్దార్లు, ఆర్డీవోలు చేసే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లకు సంబంధించి వివాదాలు వస్తే అప్పీల్, రివిజన్‌కు ఈ చట్టం అవకాశం కల్పిస్తుంది. తహసీల్దార్లు, ఆర్డీవోలు తీసుకునే నిర్ణయాలపై అప్పీల్‌ను కలెక్టర్లు లేదా అడిషనల్ కలెక్టర్లకు చేసుకోవచ్చు. తర్వాత సెకండ్ అప్పీల్‌కు కూడా వెళ్లే వెసులుబాటు కల్పించారు. సెకండ్ అప్పీల్ మాత్రం సీసీఎల్ఏకు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ అప్పీల్ నిబంధన పాత చట్టంలో లేదు. ఇక, రివిజన్ మాత్రం ప్రభుత్వం లేదా సీసీఎల్ఏ మాత్రమే చేయాలని బిల్లులో పొందుపరిచారు.

## ప్రారంభమైన పొగాకు రహిత యువత ప్రచారం 2.0

**మొదటి పేజీ తరువాయి**
అవగాహన కల్పిస్తామన్నారు. భారతదేశంలో పొగాకు వినియోగం వల్ల ప్రతి సంవత్సరం 13 లక్షల మంది మరణిస్తున్నారని ఆయన అన్నారు. పొగాకు వినియోగం క్యాన్సర్‌తో పాటు అనేక ఇతర వ్యాధులకు కారణమవుతుందని మంత్రి అన్నారు. పొగాకు రహిత తరాన్ని రూపొందించడంలో యువత సహకారం ముఖ్యమని అన్నారు. యువ తరమే దేశ భవిష్యత్తు అని, పొగాకు రహిత భారత్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా జాదవ్ దేశవ్యాప్తంగా ఉన్న వైద్య కళాశాలల్లో పొగాకు విరమణ కేంద్రాలను ప్రారంభించారు. యువతలో పొగాకు వినియోగాన్ని అరికట్టేందుకు ఇటీవల కేంద్రం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సలహాలు జారీ చేసింది. పొగాకు రహిత విద్యా సంస్థల మార్గదర్శకాలు మరియు మాన్యువల్‌ను సమర్థవంతంగా అమలు చేయడం కోసం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ మరియు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు ఒక సలహాను జారీ చేశాయి. పొగాకు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించడం మరియు విద్యా సంస్థలలో పొగాకు నియంత్రణ చర్యలను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్ తరాలను రక్షించడం లక్ష్యం. విద్యార్థుల ఆరోగ్యం మరియు శ్రేయస్సును కాపాడటానికి పొగాకు రహిత విద్యా సంస్థల మాన్యువల్ మరియు మార్గదర్శకాలను స్వీకరించమని పాఠశాలలు, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలతో సహా విద్యా సంస్థలను సలహా ప్రోత్సహిస్తుంది.

## డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు కల్పనకు ప్రభుత్వం నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి**
అందించనుంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మేలు జరిగేలా ఈ కాలేజీలను ఎంపిక చేసింది. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక జాబ్ డిమాండ్ ఉన్న బీఎఫ్ఎస్ఐ సంస్థలకు అవసరమైన నిపుణులను తీర్చిదిద్దేందుకు ఈ కోర్సు ఉపయోగపడుతోంది. అత్యంత ఖరీదైన ఈ కోర్సును డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉచితంగా అందించనుండటం విశేషం. ఈ ప్రోగ్రాంలో భాగంగా శిక్షణ తీసుకోనున్న 10 వేల మంది విద్యార్థుల వివరాలతో రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రత్యేక ఆన్లైన్ పోర్టల్ రూపొందిస్తోంది. విద్యార్థుల బయోడేటాతో పాటు చదువుతున్న కాలేజీ, వారి విద్యార్హతలు, సాంకేతిక కోర్సుల అనుభవం వివరాలన్నీ అక్కడ పొందుపరుస్తారు. బీఎఫ్ఎస్ఐ రంగంలో పేరొందిన కంపెనీలు తమకు అవసరమైన ఉద్యోగులను ఎంపిక చేసుకునేందుకు ఈ పోర్టల్ వారధిగా పని చేస్తుంది. బీఎఫ్ఎస్ఐ కంపెనీలు ఈ పోర్టల్లో ఉన్న విద్యార్థులతో నేరుగా వీడియో కాల్ ద్వారా ఇంటర్వ్యూ చేసే వీలుంటుంది. దీంతో డిగ్రీ, ఇంజనీరింగ్ లో చేరిన విద్యార్థులకు చదువుతో పాటు ఉద్యోగ భరోసాకు ప్రభుత్వం కొత్త బాటలు వేసింది. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సహకారంతో బీఎఫ్ఎస్ఐ కన్సార్టియం మినీ డిగ్రీ కోర్సుకు అవసరమైన సిలబస్ రూపొందించింది. ప్రభుత్వంపై ఆర్థిక భారం లేకుండా సీఎస్ఆర్ నిధులను సమీకరించి మూడేండ్ల పాటు ఈ శిక్షణను అందించేలా మంత్రి శ్రీధర్‌బాబు బీఎఫ్ఎస్ఐ సంస్థల ప్రతినిధులతో పలుమార్లు సంప్రదింపులు జరిపారు. ఈక్యూయాఐపీపీ అనే సంస్థ ఈ ప్రోగ్రాంకు రూ.2.50 కోట్లు అందించేందుకు ముందుకు వచ్చింది. విద్యార్థులకు ఉపాధి కల్పించేలా జీసీసీలకు, ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా ఉండటంతో పాటు సీఎస్ఆర్ నిధులను సమీకరించనుంది.

### ఈ కోర్సుకు ఎంపిక చేసిన 20 నాన్ ఇంజనీరింగ్ కాలేజీలు ఇవే

- పింగళి ప్రభుత్వ మహిళా కాలేజీ, వడ్డేపల్లి, హన్మకొండ.
- ఎస్.ఆర్ %డ% బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, ఖమ్మం.
- నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, నల్గొండ.
- ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, హైదరాబాద్.
- భవన్ డిగ్రీ మరియు పి.జి కాలేజీ, హైదరాబాద్.
- ప్రభుత్వ సిటీ కాలేజీ, హైదరాబాద్.
- ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, సిద్దిపేట.
- ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ, బేగంపేట.
- ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ఖైరతాబాద్.
- ఇందిరా ప్రియదర్శిని మహిళా డిగ్రీ కాలేజీ, నాంపల్లి.
- నిజాం కాలేజీ, హైదరాబాద్
- ఆర్.బి.వి.ఆర్.ఆర్ డిగ్రీ కాలేజీ, హైదరాబాద్.
- సెయింట్ అన్స్ మహిళా డిగ్రీ కాలేజీ, మెహిదీపట్నం.
- సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా డిగ్రీ కాలేజీ, హైదరాబాద్.
- సెయింట్ పియస్ ఎక్స్ మహిళా డిగ్రీ కాలేజీ, నాచారం.
- తారా ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, సంగారెడ్డి.
- ఎం.వి.ఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, మహబూబ్‌నగర్.
- ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, కరీంనగర్.
- తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, కోఠి
- గిరిరాజ్ ప్రభుత్వ కాలేజీ, నిజామాబాద్.


### 18 ఇంజనీరింగ్ కాలేజీలు

- బివిఆర్ఐటి హైదరాబాద్ ఇంజనీరింగ్ కాలేజీ (జెఎన్‌టియు హెచ్)
- జి.నారాయణమ్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (జెఎన్‌టియు హెచ్)
- గోకరాజు రంగరాజు ఇంజనీరింగ్ %డ% టెక్నాలజీ కాలేజీ (జెఎన్‌టియు హెచ్)
- జె.బి ఇంజనీరింగ్ %డ% టెక్నాలజీ కాలేజీ (జెఎన్‌టియు హెచ్)
- జెఎన్‌టియు కూకట్‌పల్లి ప్రధాన క్యాంపస్ (జెఎన్‌టియు హెచ్)
- కేశవ్ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (జెఎన్‌టియు హెచ్)
- మహాత్మా గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (జెఎన్‌టియు హెచ్)
- వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీ (జెఎన్‌టియు హెచ్)
- వల్లూరుపల్లి నాగేశ్వరరావు విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ %డ% టెక్నాలజీ (జెఎన్‌టియు హెచ్)
- కిట్స్ వరంగల్ (కేయూ)
- చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఓయూ)
- మాతృశ్రీ ఇంజనీరింగ్ కాలేజీ (ఓయూ)
- మాటూరి వెంకట సుబ్బారావు ఇంజనీరింగ్ కాలేజీ (ఓయూ)
- మెథడిస్ట్ ఇంజనీరింగ్ %డ% టెక్నాలజీ కాలేజీ (ఓయూ)
- ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కాలేజీ ఓయూ)
- స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ %డ% టెక్నాలజీ కాలేజీ (ఓయూ)
- ఆర్జీయుకేటీ బాసర (ఆర్జీయుకేటీ)
- బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నర్సాపూర్ (జెఎన్‌టియు హెచ్)

## చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా జరపాలి

### రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 26న తెలంగాణ సాయుద పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె పుట్టిన రోజు వేడుకలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. ఈ ఫంక్షన్ వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. ఈ వేడుకలకు అయ్యే ఖర్చు బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సమకూరుస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా కోటి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెడతామని ఇటీవల రవీంద్రభారతిలో జరిగిన ఐలమ్మ వర్ధంతి వేడుకల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అంతేగాక ఆమె కుటుంబసభ్యులు ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తూ ఆమె మనవరాలు శ్వేతను మహిళా కమీషన్ లో సభ్యురాలిగా నియమిస్తామని చెప్పారు.



## ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి ఇంటిని సర్వే చేయాలి




**మొదటి పేజీ తరువాయి**
కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమీక్షించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని, బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా ప్రతి ఇల్లు సర్వే చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఓటరు జాబితా సవరణపై, యాప్ వినియోగంపై బూత్ లెవల్ ఆఫీసర్లకు పూర్తిస్థాయి అవగాహన ఉండాలని, ఫామ్ 6, 7, 8 దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చూడాలని తెలిపారు. ఎ.ఆర్.ఓ లు, ఎ.ఇ.ఆర్.ఓ లు ప్రతి పోలింగ్ స్టేషన్ ను నిర్ణీత సమయంలో తనిఖీ చేయాలని అన్నారు. సర్వేలో కుటుంబాల వివరాలు, అడ్రస్ లు సరిగా పరిశీలించాలని, ఫోటోలు, అడ్రసులను, కొత్త పోలింగ్ కేంద్రాలకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో పాటు బూత్ లెవల్ అసిస్టెంట్లను నియమించేలా రాజకీయ పార్టీలకు తెలపాలని, డ్రాఫ్ట్ ఎలక్టోరల్ జాబితాలను రాజకీయ పార్టీలకు అందించాలని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసే పోలింగ్ స్టేషన్లను విజిట్ చేసి వివరాలు తెలపాలని అన్నారు. తేదీ. 01-01-2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే ప్రతి ఒక్కరిని ముందస్తుగానే గుర్తించి ఓటరు నమోదు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

## ఓటుకు నోటు విచారణకు నిందితులు డుమ్మా

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): నాంపల్లి కోర్టులో మంగళవారం ఓటుకు నోటు ఈడీ కేసులో విచారణ జరిగింది. మంగళవారం కోర్టు విచారణకు సీఎం రేవంత్ రెడ్డి హాజరు కాలేదు. ఈ కేసులో రేవంత్ రెడ్డితోపాటు నిందితులుగా ఉన్న మత్తయ్య, ఉదయ్ సింహా, కేం కృష్ణ కీర్తన్, సండ్ర వెంకట వీరయ్య, సెబాస్టియన్ లు కూడా విచారణకు హాజరు కాలేదు. దీంతో నిందితుల గైర్హాజరుపై నాంపల్లి కోర్టు అసహనం వ్యక్తం చేసింది. సెప్టెంబర్ 24న జరిగే విచారణకు మినహాయింపు ఇవ్వాలని నిందితులు కోర్టును కోరారు. ఈ మేరకు తదుపరి విచారణ అక్టోబర్ 16న ఉంది. అక్టోబర్ 16న తప్పకుండా విచారణకు హాజరు కావాలని నాంపల్లి కోర్టు సీఎం రేవంత్ రెడ్డిని ఆదేశించింది. రేవంత్ రెడ్డితోపాటు ఓటుకు నోటు కేసులో నిందితులందరూ అక్టోబర్ 16న కచ్చితంగా కోర్టుకు రావాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది.

## రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**మొదటి పేజీ తరువాయి**
నెలలవుతున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని బీజేపీ మండిపడుతోంది. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకూ దాని ఊసే ఎత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని తెలంగాణ బీజేపీ డిమాండ్ చేస్తోంది. కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ నేతలు అంటున్నారు. రైతు డిమాండ్ల సాధన కోసం ఈ నెల 30న ఇందిరాపార్కు దగ్గర 24 గంటల దీక్ష బీజేపీ చేపట్టనుంది. ఈ దీక్ష అక్టోబర్ 1న ముగియనుంది.

## పార్టీ ఫిరాయింపుల మీద స్పీకర్ సంచలన వ్యాఖ్యలు

**మొదటి పేజీ తరువాయి**
పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై స్పందించిన తెలంగాణ హైకోర్ట్ ఫిరాయింపు నేతలపై వేటు వేయాలని, లేదంటే మేమే సుమోటోగా తీసుకొని, రంగలోకి దిగాల్సి ఉంటుందని అసెంబ్లీ స్పీకర్ కు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో స్పీకర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కోర్టు తీర్పు అనుగుణంగా ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటార లేదా అనేది మరికొద్ది రోజుల్లో తేలనుంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# బలపడుతున్న వాణిజ్య బంధాలు

భారత్ అమెరికా మధ్య రక్షణ, వాణిజ్య బంధం బలపడుతోంది. అమెరికాలో భారతీయులు ఎక్కువే. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ అభిమానులు చాలా మంది ఉన్నారు. వీరంతా మోదీ ఎప్పుడు అమెరికా వెళ్లినా ఘన స్వాగతం పలకడమే కాదు.. ఓ భారీ ఈవెంట్ కూడా నిర్వహిస్తుంటారు. తాజాగా ప్రధాని మోదీ 3 రోజుల పర్యటనకు అమెరికాకు వెళ్లడంతో.. ప్రవాసులంతా.. వేలాదిగా తరలివచ్చారు. లాంగ్ ఐలాండ్‌లో నస్సావు కొలీజియం స్టేడియం మొత్తం అభిమానులతో నిండిపోయింది. ఈ సందర్భంగా.. సుదీర్ఘ ప్రసంగం చేసిన ప్రధాని మోదీ.. ఇండియా ఎలా వేగంగా అభివృద్ధి చెందుతోందో తెలిపారు.ప్రధాని మోదీ రకరకాల అంశాలపై మాట్లాడారు. భారత్-అమెరికా సంబంధాలపై ముచ్చటించారు. అమెరికాలో భారతీయుల్ని మెచ్చుకున్నారు. వారే ఇండియాకి బ్రాండ్ అంబాసిడర్లు అని అన్నారు. వారి కారణంగానే ఇండియా-అమెరికా సంబంధాలు బలపడుతున్నాయని తెలిపారు. రెండు ప్రజాస్వామ్య దేశాల మధ్య వారధిని నిర్మించడంలో ప్రవాసుల పాత్రను మోదీ మెచ్చుకున్నారు. అందరికీ ఏఐ అంటే.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గుర్తొస్తుందన్న మోదీ.. తనకు మాత్రం ఏఐ అంటే అమెరికా-ఇండియా గుర్తొస్తాయని అన్నారు. ఈ క్రమంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కిల్లర్ డ్రోన్‌లను అమెరికా నుంచి భారత్ కొనుగోలు చేయనుంది. ఈ ఒప్పందాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు జో బిడెన్ ఖరారు చేశారు. భారతదేశం అమెరికా నుండి ఎంక్యూ-9బి (16 స్కై గార్డియన్, 15 సీ గార్డియన్) రిమోట్‌గా పైలట్ చేసే విమాన డ్రోన్‌లను కొనుగోలు చేయబోతోంది. ఈ డ్రోన్ల ధర దాదాపు 3 బిలియన్ డాలర్లు.గత ఏడాది జూన్‌లో, రక్షణ మంత్రిత్వ శాఖ అమెరికా నుండి గాలి నుండి ఉపరితల క్షిపణులు, లేజర్-గైడెడ్ బాంబులతో కూడిన ఎంక్యూ-9బి స్కై గార్డియన్, సీ గార్డియన్ సాయుధ డ్రోన్‌లను కొనుగోలు చేయడానికి ఆమోదించింది. భారత్-అమెరికా డిఫెన్స్ ఇండస్ట్రియల్ కోఆపరేషన్ రోడ్‌మ్యాప్‌ను మోదీ, బిడెన్ ప్రశంసించారు. ఈ రోడ్‌మ్యాప్ కింద, భారీ పరికరాలు, జెట్ ఇంజిన్‌లు, మందుగుండు సామగ్రి, గ్రౌండ్ మొబిలిటీ సిస్టమ్‌ల వంటి ఆయుధాల తయారీని చేర్చారు. ఈ ముఖ్యమైన సహకారంలో, లిక్విడ్ రోబోటిక్స్, భారత సముద్ర రక్షణ ఇంజనీరింగ్, సముద్ర భద్రతను పెంపొందించడానికి మానవరహిత ఉపరితల వాహనాల ఉత్పత్తికి కూడా ప్రాధాన్యత ఇవ్వనుంది.క్వాడ్ కాన్ఫరెన్స్ అనంతరం ఇరువురు నేతలూ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరువురు నేతలు భారత్-అమెరికా భాగస్వామ్యాన్ని చాలా పటిష్టంగా అభివర్ణించారు. పరస్పర ఆసక్తి ఉన్న రంగాల్లో ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకునేందుకు ఇరువురు నేతలు చర్చించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంతో సహా ప్రపంచ, ప్రాంతీయ సమస్యలపై సమావేశంలో చర్చించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇటీవల మోదీ ఉక్రెయిన్ పర్యటనపై ద్వైపాక్షిక సమావేశంలో చర్చ జరిగింది., యుఎస్-ఇండియా సిఇఒ ఫోరమ్‌కు కో-ఛైర్‌గా ఉన్న రెండు కంపెనీలు లాక్‌హీడ్ మార్టిన్ మరియు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ మధ్య సి-130జె సూపర్ హెర్క్యులస్ ఎయిర్‌క్రాఫ్ట్‌పై టీమ్ ఒప్పందాన్ని ఇరువురు నేతలు అభినందించారు. క్వాడ్ ఎవరికీ వ్యతిరేకం కాదనీ, ఇది అంతర్జాతీయ భద్రత, సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతకు మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ అన్నారు. దక్షిణ, తూర్పు చైనా సముద్రంలో వివాదాలలో నిమగ్నమై ఉన్న చైనాపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. అమెరికాలోని డెలావేర్‌లో జరుగుతున్న క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రపంచాన్ని ఉద్రిక్తతలు, సంఘర్షణలు చుట్టుముట్టిన సమయంలో ఈ సమావేశం జరుగుతుందన్నారు. అలాంటి పరిస్థితిలో భాగస్వామ్య ప్రజాస్వామ్య విలువల ఆధారంగదా క్వాడ్‌తో కలిసి పనిచేయడం మొత్తం మానవాళికి చాలా ముఖ్యమని చెప్పారు. 2021లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అధ్యక్షతన జరిగిన తొలి క్వాడ్ సదస్సును ప్రధాని గుర్తుచేసుకున్నారు. చాలా తక్కువ సమయంలో క్వాడ్ దేశాలు సహకారాన్ని ప్రతి దిశలో విస్తరించాయని చెప్పారు. 2025లో ఈ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తుండటంతో ఎంతో సంతోషంగా ఉందన్నారు.అ-130 సూపర్ హెర్క్యులస్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను నిర్వహించే భారత నౌకాదళం, గ్లోబల్ పార్ట్‌నర్‌ల సంసిద్ధతకు మద్దతుగా భారతదేశంలో కొత్త మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ సదుపాయాన్ని ఈ ఒప్పందం ఏర్పాటు చేస్తుంది. యుఎస్-ఇండియా రక్షణ, ఏరోస్పేస్ సహకారంలో ఇది ఒక ముఖ్యమైన దశ. ఇది ఇరుపక్షాల లోతైన వ్యూహాత్మక, సాంకేతిక భాగస్వామ్య సంబంధాలను ప్రతిబింబిస్తుంది.

# రేషన్ దుకాణాల్లో రాయితీపై నూనెను సరఫరా చేయాలి

## సిపిఐ డిమాండ్



పాలకవీడు, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): హిందువుల పండుగలైనదసరా దీపావళి త్వరలో రానున్నందున రేషన్ దుకాణాల ద్వారా సబ్సిడీపై వంటనూనెలు మరియు పంచదార, పప్పు దినుసులను అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నాడు ఆయన పాలకవీడు మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి ముల్ల జానయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సాకుగా చూపించి, బ్లాక్ మార్కెట్ దారులు ఉల్లిగడ్డ మొదలుకొని అన్నీ నిత్యజీవితావసర వస్తువులను గోదాముల్లో దాచి పెట్టి కృత్రిమ కొరతసృష్టించి ఇష్టారాజ్యంగా ధరలు పెంచి పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని, ప్రభుత్వం నిర్వహిస్తున్న చౌక దుకాణాల ద్వారా కేరళ ప్రభుత్వం మాదిరి 10 రకాల నిత్య జీవితాసర వస్తువులను ప్రజలకు సబ్సిడీపై అందించాలని ఆయన కోరారు. దేశంలో పామాయిల్ రైతులకు మద్దతు ధర కల్పించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 20% దిగుమతి సుఖం తగ్గించిందని దీనివల్ల నూనె ధరలు తగ్గుతాయని పసిగట్టిన డీలర్లు ఉన్న సరుకులు బ్లాక్ మార్కెట్కు చేరవేస్తున్నారని, పట్టణ ప్రాంతాల్లోని స్థానిక వ్యాపారులు కూడా సరుకుల ధర పెంచి అమ్ముతున్నారని దీంతో ఒక్కసారిగా పామాయిల్ ధర కేజీకి 20 రూపాయలు పెరిగిందని, ఉల్లిగడ్డల ధరలు మళ్ళీ కేజీ ?100 అయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని కూరగాయల ధరలు కూడా పేద ప్రజలకు అందుబాటులో లేకపోవడం విచారకరమని, ఇటీవల కురిసిన వర్షాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని పంట భూముల్లో ఇసుక మేటలు వేసిందని, త్వరలో రాబోతున్న రెండు పెద్ద పండుగల వల్ల ప్రజలపై మరింత ఆర్థిక భారం పడనున్నందున ప్రభుత్వం కృత్రిమ కొరతను నివారించి పేదలకు అండగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు వారి వెంట మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను,మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఉన్నారు.

# మండలానికి పెద్ద జీతగాడిగా పనిచేస్తా

- ♦ సంతస్థలానికి త్వరలోనే కంపౌండ్ ఏర్పాటు
- ♦ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



పెబ్బేరు, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): తనపై ఇంత అభిమానం చూపి వనపర్తి ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ కాపలాదారుడుగా ఉండి పనిచేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అధ్యక్ష ఉపాధ్యక్షులతో పాటు డైరెక్టర్లు అందరినీ సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణానికి వచ్చిన ఎమ్మెల్యేకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు డప్పు వాయిద్యాల మధ్యన బాణాసంచా కాల్చుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మార్కెట్ యార్డ్ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్లు అందరూ మార్కెట్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కబ్జాకు గురైన పెబ్బేరు సంత స్థలానికి తాను కావలదారుడుగా ఉండి 30 ఎకరాల 22 కుంటలకు దగ్గరుండి కంపౌండ్ వాల్ ఏర్పాటు చేయిస్తారని ఆయన అన్నారు.రైతు రుణమాఫీ పై మాట్లాడి నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని లక్ష రుణమాఫీ చేస్తామని విడతల వారీగా అన్నదాతలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే విమర్శించారు. రైతు భీమా,రైతు భరోసా పథకాలను పక్కాగా అమలు చేసి రైతు శ్రేయస్సు ప్రభుత్వ శ్రేయస్సుగా నిలిపేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అప్పుడు గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీకి 69 వేల కోట్లు అప్పు చూయిస్తే కేవలం 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ ఆరు లక్షల 80వేల కోట్ల రూపాయలను అప్పుగా చూపించి రాష్ట్రాన్ని దివాలా తీయించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రానున్న గాంధీ జయంతి నుంచి రాష్ట్రంలోని ప్రజలందరికీ డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ డిజిటల్ రేషన్ కార్డుతో పాటు ఆరోగ్యశ్రీ కార్డు సైతం ఉంటుందని ఆయన వివరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అందించే తొమ్మిది రకాల రేషన్ సరుకులను అందించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొంతమంది బీఆర్ఎస్ నాయకులు పని లేక పాత పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారని విమర్శిస్తున్నారని 2009లో ప్రారంభించిన కల్వకుర్తి ఎత్తిపోతులకు అక్కడక్కడ బొక్కలు పెట్టి తామే సాగు నిరంధించామని ప్రగల్బాలు పలికే వీరు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఇండ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అర్హతలైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు త్వరలోనే అందుతాయని ఎమ్మెల్యే తెలిపారు. పెబ్బేరు పట్టణంలోని ప్రతి వార్డును అన్ని విధాల బాగు చేస్తామని అభివృద్ధి చేసేందుకు తను ఎల్లవేళలా కృషి చేస్తానని పెబ్బేరు ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎల్లవేళలా ఆదరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎంపి చేతుల మీదుగా ఆర్టిఐ అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల



మహబూబ్ నగర్ జిల్లా, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ఏర్పుల నాగరాజ్, నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పంతిగి చిన్నయ్య ఆధ్వర్యంలోహొనారాయణపేట జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30 రోజున సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరఫునహొనిర్వహించబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను మహబూబ్ నగర్ ఎంపీ గౌరవనీయులు శ్రీమతి డీకే అరుణమ్మ మేడం చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌరవ ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పి. రాజు, నారాయణపేట జిల్లా సభ్యులు గజలప్ప, సంద కృష్ణ,నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జీహొఎడ్ల కుర్మయ్య, మక్తల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సునీల్ యాదవ్, నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షులు గణేష్,హొకృష్ణ మండల అధ్యక్షుడు జిందప్ప, మద్దూరు మండల అధ్యక్షుడు వెంకటయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కాంగ్రెస్ పాలనలో ప్రజలు మోసపోయారు

- హామీల అమల్లో రేవంత్ సర్కార్ పూర్తి విఫలం
- వచ్చే స్థానిక సంస్థల్లో గెలవాలంటే బీజేపీ సభ్యత్వాలు పెంచాలి
- ప్రతి కార్యకర్త లక్ష్యసాధన కోసం పోరాటం చేయాలి

## మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యులు డీకే అరుణ



ఆత్మకూర్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): విశేష్ సంపర్కు అభియాన్ కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా ఆత్మకూర్ మరియు అమరచింత మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణమ్మ లాంఛనంగా ప్రారంభించారు. స్థానికులచే డిజిటల్ సభ్యత్వాలు నమోదు చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ కాంగ్రెస్ పాలనతో తెలంగాణ ప్రజలు మోసపోయారన్నారు. హామీల అమలులో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని చేయబడ్డారు. ఇప్పటికీ రైతు భరోసా ఇవ్వలేదని మహిళలకు 2500 పెన్షన్ అందలేదని గుర్తు చేశారు,హామీల అమలు చేతకాక హైడ్రా పేరుతో కాంగ్రెస్ సర్కార్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మండిపడ్డారు.కావున తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిజెపిని కోరుకుంటున్నారు. ప్రతి ఒక్కరూ బూత్ స్థాయిలో ప్రతి ఇంటింటికి వెళ్లి బిజెపి సభ్యత్వం నమోదు చేసి రానున్న కాలంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసేలా అందరు కృషి చేయాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పవిత్ర కార్యంగా భావించాలని వారు అన్నారు. లక్ష్యానికి మించి బిజెపి సభ్యత్వ నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, బి.కొండయ్య ఆయా మండలాల పట్టణ గ్రామీణ అధ్యక్షులు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల ఎక్సయిజ్ స్టేషన్ లో వాహనాల వేలం

పరకాల, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని ఎక్సయిజ్ స్టేషన్ లో వివిధ కేసులలో పట్టుబడిన (16) ద్విచక్ర వాహనాలు నేడు ఉదయం 10.30 ని లకు పరకాలలోని ఎక్సయిజ్ స్టేషన్ నందు వేలం నిర్వహించబడుతుంది. ఆసక్తి ఉన్న వారు వాహనం యొక్క అప్ సెట్ ప్రైస్ (ఎంవీ నిర్ణయించిన ధర ) పై 50శాతం డిపాజిట్ గా చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును.

# ప్రాథమిక పాఠశాల సందర్శించిన ఎమ్మెల్యే





నారాయణ్ పేట జిల్లా, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లాలోని మక్తల్ నియోజక వర్గంలోని నర్వ మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, అలాగే తరగతిలో విద్యార్థులకు పాఠాలు బోధించాడు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అడిగిన కోరిక మేరకు పాఠశాల ప్రహరీ గోడను త్వరలోనే ఏర్పాటు చేయిస్తాం అని అన్నారు.

# పార్టీ కార్యకర్తలకు ఆర్థిక సహాయం అందించిన కాకులమర్రి లక్ష్మణ్ రావు



ములుగు, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): జాకారం గ్రామానికి చెందిన ఓరుగంటి రాజేంద్ర ప్రసాద్ గత అస్సంబ్లీ ఎన్నికల్లో కేసులో ఇరుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు అనే విషయం తెలుసుకొని వారి కుటుంబం కేసుల కోసం ఖర్చులు పెట్టుకొని ఇబ్బంది పడుతుంటే ఆర్థికంగా అండగా ఉండాలని సహృదయంతో మానవత్వ దృక్పథంతో వారి కుటుంబానికి 8000వేల రూపాయలు సహాయం చేసి తన మనవత్వని చాటుకున్నారు. ఇట్టి పైసలను బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు గంద్రకోట సుధీర్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల ఉపాధ్యక్షులు కవ్వంపల్లి బాబు ఎంపీటీసీ జన్నారపు శ్రీను జాకారం సర్పంచ్ దాసరి రమేష్ లు పాల్గొన్నారు.

# పదవ తరగతి మేమో పోయినది

గరిడేపల్లి, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం యర్రకుంట గ్రామానికి చెందిన గుర్రాల ఉపేందర్ తండ్రి సైదులు గత బుధవారం రోజున గరిడేపల్లి ఎమ్మార్వో ఆఫీస్ నందు పని ఉండి గడ్డిపల్లి నుండి గరిడేపల్లి కి బస్సు ఎక్కిదిగే క్రమంలో బ్యాగ్ తో పాటు ఒరిజినల్ పదవ తరగతి మేమో, రేషన్ కార్డు, ఆధార్ కార్డులు మరిచిపోవడం జరిగింది. అనంతరం వెళ్లి వెతగ్గ దొరకలేదు. కావున నా యందు దయఉంచి దొరికిన వారు 95533 77191 నెంబర్ కి కాల్ చేయగలరని మనవి.

# మాటల ప్రభుత్వం కాదు - చేతల ప్రభుత్వం ఇది

**– అర్హులకు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తాం**
**– నాడు కాంగ్రెస్ హయాంలో.. నేడు మళ్ళీ కాంగ్రెస్ హయాంలోనే**
**– డిజిటల్ హెల్త్, రేషన్ కార్డుల పంపిణికి రంగం సిద్ధం**

కాజీపేట, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతిమాట, ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజిపేట 47వ డివిజన్ బాలాజీ నగర్, భవాని నగర్ లలో రూ. 40లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. డివిజన్ లలో ప్రతి వార్డులలో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ ల నిర్మాణం పనులు చెప్పాడుతామని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. మంజూరు చేసిన పనులను నిర్ణత సమయంలో పూర్తి నాణ్యత ప్రమాణాలు అమలుచేస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు





రేషన్ కార్డులను, డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు.

**కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిని...**

47వ డివిజన్ అభివృద్ధి పర్యటనలో భాగంగా గౌ. శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపిల్లల పెళ్లికి సహాయకంగా అందిస్తున్న కళ్యాణ లక్ష్మీ /షాది ముబారక్ చెక్కులను స్థానిక డివిజన్ కీ చెందిన బద్వాత్ చిన్న, ఎడ్ల రామకృష్ణ, షేక్ ఆఫ్జల్ పాషా లకు రూ. 300,348/–ల విలువ గల చెక్కులను 3మంది లబ్ధిదారులకు అందించారు. రానున్న రోజుల్లో కళ్యాణ లక్ష్మీ, CMRF చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వచ్చి అందజేయడం జరుగతుందని తెలిపారు.

**జూబ్లీ మార్కెట్ సందర్శన :**

కాజిపేట పరిధిలోని జూబ్లీ మార్కెట్ పరిసర ప్రాంతాలను సందర్శించారు. మార్కెట్ ఆవరణ సువిషాలంగా ఉన్నప్పటికీ చిరు వ్యాపారాలు రహదారి వేంట దుకాణాలను ఏర్పాటు చేయడం వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని వెంటనే సమస్య పరిసలష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ అవతరణ దినోత్సవం సందర్బంగా షీ టీం అవగాహన సదస్సు

హన్మకొండ, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): హన్మకొండలోని సుమతి రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు ఎన్ఎస్ఎస్ అవతరణ దినోత్సవ సందర్భంగా పలురకాల సామాజిక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా షి టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాలు అదుపులో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని షీ టీం సీఐ సుజాత అన్నారు. సుమతి రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ 500కి పైగా విద్యార్థులను సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈవ్ టిజింగ్ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్బుక్ ఇన్స్టగ్రం లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు వివరాలు పంచుకోవడం జాగ్రత్త వహించాలని సైబర్ నేరాలపై అవగాహన కలిగించారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలకు ఎవరి నుండైనా ఇబ్బందులకు గురైనప్పుడు కుటుంబ సభ్యులతో పంచుకోవాలని లేదా ధైర్యంగా ఈ క్రింది ఫోన్ నెంబర్లకి సమాచారం ఇవ్వాలరూ 8712685257, 8712685142, 8712685270 కి వాటాసాప్ ద్వారా కానీ నేరగా ఫోన్ కానీ పిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ



రాజశ్రీ రెడ్డి, కళాశాల ఎన్ఎస్ఎస్ మరియు ఇ సి ఇ బ్రాంచ్ హెడ్ డాక్టర్ కే. మహేందర్ శర్మ అనేక సేవ ధృక్పడమైన విషయాలను వివరించి ఎన్ఎస్ఎస్ ద్వార సమాజానికి చేసే సేవ కార్ర్యమాలు వివరించారు. ఈ కార్ర్యమంలో విద్యార్దులు సామాజిక విషయాల గురించి అవగాహన నాట్య రూపంలో, కళల రూపంలో చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శశి కుమార్ రెడ్డి, రవికిరణ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ మరియు షీ టీం సిబ్బంది అయినా భాస్కర్ హెడ్ కానిస్టేబుల్ మరియు రామ్ రెడ్డి సువార్త లు మరియు విద్యార్థుల పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలి

**♦ ఆయన మరణం ఈ దేశానికి తీరనిలోటు**
**♦ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ**
**♦ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏచూరి సస్మరణ సభ**

హన్మకొండ కేయు, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ డిపార్ట్మెంటల్ సెమినార్ హాల్లో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షులు స్టాలిన్ అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మాజీ అధ్యక్షులు సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభను నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల చక్రపాణి, మాజీ ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా నాయకులు యూనివర్సిటీ కాంట్రాక్టు లెక్చరెర్స్ గౌరవ అధ్యక్షులు అంజన్ రావు, కాకతీయ యూనివర్సిటీ లెక్చరర్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ సిఐటియు కేయు కార్యదర్శి మెట్టు రవిల హాజరయ్యారు ముఖ్యఅతిథిగా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించవలసిన ఆవశ్యకత ఎంతో ఉన్నదని ఇప్పుడు దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక రాజకీయ సంక్షోభం నుండి బయటపడడానికి సోషలిజం ఒక్కటే శాస్త్రీయమైన పద్ధతి అని ఇలాంటి సమయంలో దేశంలోనే పెద్ద ఎత్తున కార్మిక కర్షక రంగానికి నాయకత్వం వహిస్తూ ప్రపంచ కమ్యూనిస్టు దేశాలను సమన్వయం చేస్తున్న సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి ఏచూరి మరణం ఈ దేశ ప్రజానీకానికి శ్రామిక వర్గానికి అలాగే అంతర్జాతీయ వాదానికి తీరనిలోటు అని అన్నారు. అనంతరం యూనివర్సిటీ లెక్చరర్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఎంతో అపర మేధావని ఆయన మరణం బాధాకరాణం అని అన్నారు నా జీవిత





కాలంలో సీతారాం ఏచూరితో రెండు రోజులు గడిపే అవకాశం వచ్చిందని దానికి ఎంతో సంతోషిస్తున్నాను అని గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, అనుష సహాయ కార్యదర్శులు జస్వంత్, పరిమళ కాకతీయ యూనివర్సిటీ అద్యక్షులు సాయి కిరణ్ నాయకులు కుమార్ సాయి రాహుల్ కావ్య ప్రవళిక అనూష శిరీష సందీప్ రాజ్ కుమార్ ప్రదీప్ వివిధ విద్యార్ధి సంఘాల నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు పార్గొన్నారు.

# దామగుండం అడవిని కాపాడుకుందాం

**– ప్రకృతి వైపరీత్యాలు జరగకుండా రక్షించుకుందాం**
**– డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ శ్రవణ్ పిలుపు**

హన్మకొండ, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): దేశ భద్రత పేరుతో ఇండియన్ నేవీ దామగుండం రిజర్వ్ అడవుల్లో ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్ ను ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం హన్మకొండలోని అశోక జంక్షన్ వద్ద డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియచేసారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఆ సంఘ రాష్ట్ర కన్వినర్, కో కన్వీనర్లు శ్రావణ్, గణేష్ లు మాట్లాడతూ దాదాపు మూడు వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న దామగూడెం అడవిలో వన్య ప్రాణులు, ఔషధ మొక్కలతో పాటు కొన్ని లక్షల చెట్లు ఉన్న ఈ దామగుండం రిజర్వు ఫారెస్ట్ భూములను నరికి వేస్తూ ఆ స్థలంలో ఇండియన్ నేవికి చెందిన లోఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్ ను ఏర్పాటు చేయడం వలన ఆ ప్రాంతంలో పర్యావరణం దెబ్బ తీనడమే కాకుండా, ఆ అడవిని నమ్ముకొని జీవిస్తున్న ప్రజలు ఉపాధిని కోల్పోతారని, ఒక వైపు దేశంలోని ఢిల్లీ లాంటి రాష్ట్రాలు కాలుష్యం వల్ల తీవ్ర అనారోగ్యానికి శ్వాస సంబంధిత వ్యాధిలకు గురౌతున్న ఈ తరుణంలో అడవులను పెంచడం పక్కన బెట్టి ఉన్న సహజమైన వైవిధ్యమైన అడవులను నరికి వేస్తూ రాడార్ స్టేషన్ నిర్మించడం అనేది ప్రజా వ్యతిరేక చర్య అని, అభివృద్ధి చెందిన అమెరికా చైనా, దుబాయ్ లాంటి ఇతర దేశాలు ఎడారులను సైతం ఆడవులుగా మారుస్తుంటే కేవలం మన దేశంలో మాత్రం అందుకు భిన్నంగా అడవులను నాశనం చేస్తున్నారని, ఇలాంటి ప్రాజెక్టులను ప్రజలు, సైంటిస్టులు, ప్రకృతి ప్రేమికులు వ్యతిరేకించిన ప్రతి సారి ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయం అని మొత్తం సమస్యనే పక్క దారి పట్టిస్తున్నారని, వందల ఎకరాల అడవిని లక్షల చెట్లను నరికి దానికి కంపెన్సేషన్ కింద మొక్కలు నాటుతాం అని నేవీ అధికారులు అనడం హాస్యాస్పదంగా ఉందని, ఒక మొక్క వృక్షంగా



మారడానికి కొన్ని ఏళ్లు పడుతుందని, వారు పెట్టె ఆ చెట్లు అడవిగా మారడానికి వందల ఏళ్లు పట్టొచ్చని , నేవీ అధికారులు పెట్టే ఆ చిన్న చిన్న శోకేజ్ మొక్కలు నిజంగా కంపెన్సేట్ చేస్తాయా? అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అడుగుతున్నామన్నారు. అలాగే ఒకవేళ రాడార్ స్టేషన్ దేశ భద్రతకు సంబంధించిందే ఐతే మరి అక్కడ నిర్మించే రాడార్ స్టేషన్ వల్ల వచ్చే రేడియేషన్ కు గురయ్యే ప్రజలు ఈ దేశస్థులు కాదా? హైదరాబాద్ కు ఆక్సిజన్ ఇచ్చే అడవి ఈ దేశంలో భాగం కాదా? రాడార్ స్టేషన్ ను దేశంలో మరో చోట నిర్మించాలని, సహజ సిద్ధమైన ఈ అడవి అనేది కొన్ని వందల ఏళ్లుగా ఉన్న వట వృక్షాలకు వైవిధ్యానికి ఒక పేరు గాంచిందని, ఒకవైపు రిజర్వ్ ఫారెస్ట్ అని గుర్తిస్తునే అదే రిజర్వ్ ఫారెస్టును నేవీకి అప్పగించడం ఏంటని వారు ప్రశ్నించారు. ఇప్పటికే మన ఇళ్లలో ప్లాస్టిక్ చెట్లను పెట్టుకునే స్థాయికి వెళ్ళామంటే రానున్న రోజుల్లో ప్రకృతిలో జరిగే విధ్వంసాలను గుర్తు చేసుకుంటూ ఇటీవల కేరళ రాష్టంలోని వాయనాడ్ ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యం లాంటి ఘటనలు మళ్లి మళ్లీ జరగకుండా మనం అడవులను, ప్రకృతిని రక్షించుకోవాలన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హన్మకొండ జిల్లా కన్వినర్ ఉప్పుల శివ, శరత్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అనిల్, అభినయ్, శిరీష,చందన, కళ్యాణి, జయరాం, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

# నయా వరంగల్ నిర్మాణమే కాంగ్రెస్ లక్ష్యం

**■ స్వేచ్ఛాయుత వాతావరణంలో సాగిన సర్వసభ్య సమావేశం**
**■ నయింనగర్ బ్రిడ్జి నిర్మాణం పట్ల సభ ధన్యవాదా తీర్మానం**
**■ ప్రతి అంశం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తాం ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రథమ ధ్యేయం: ఎమ్మెల్యే నాయిని**

వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, పర్యావరణ మరియు అటవీ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల శాసన సభ్యులు రేవురి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా సభ మొదటగా 61వ డివిజన్ కార్పొరేటర్ దివంగత ఎలకంటి రాములు మరణానికి సంతాపం తెలియజేసి, మౌనం పాటించింది. మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి కామెంట్స్... గతంలో ఎన్నడూ జరగని రీతిలో సభ మర్యాదలు పాటిస్తూ పార్టీలకు అతీతంగా ప్రతి సభ్యుడికి అవకాశం కల్పించడం జరిగింది. స్థానికంగా శాసన సభ్యులుగా మేము చేసిన పనులను చేయబోయే పనులను చేయాల్సిన పనులను సభలో సవివరంగా వివరించడం జరిగింది. మేయర్, మంత్రి, ఎమ్మెల్యేలమందరం వరంగల్ కార్పొరేషన్ కి రావాల్సిన నిధుల కోసం సభ తీర్మాణం తెలిపింది. అందరి సహకారంతో ఈ రోజు నాయిమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణం నిర్ణిత సమయంలో పూర్తి అయింది.



ముఖ్యంగా అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్, పారిశుద్ధ్య నిర్వహణ, మంచి నీటి సరఫరా, విద్యుత్ సరఫరా అంశాల పట్ల సభ కూలంకషంగా చర్చిండం జరిగింది. అన్నిశాఖల అధికారులు ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యలపై స్పందించలేని అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. బడ్జెట్ లేకున్నా కోట్లలో పనులకు శంకుస్థాపనలు చేసి ఈ రోజు నిధులను అస్తవ్యస్తంగా మార్చిన గత పాలకులు. ప్రథమ పౌరులకు కనీస స్వేచ్ఛ ఇవ్వని దాఖలు కానీ నేడు అన్ని పార్టీల కార్పొరేటర్లకు మాట్లాడే అవకాశం కల్పించడం జరిగింది. అభివృద్ధి, సంక్షేమ విషయంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఎటువంటి తారతమ్యం లేదు. త్వరలో ముఖ్యమంత్రి పర్యటన ఉండబోతుంది. కనీవినీ ఎరుగని రీతిలో మహా నగరానికి నిధులు కేటాయించబోతున్నారు. దుష్టశక్తులు ఎప్పుడు అభివృద్ధికి ఆటంకం కల్పించే విధంగా, సభ మర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించినప్పటికి లక్ష్య సాధన మా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ఇష్టానుసారంగా కార్పొరేషన్ నడిపించిన గత పోకడలకు స్వస్తి పలికి మంత్రి, మేయర్, ఎమ్మెల్యేలు అందరం నూతన సంప్రదాయానికి శ్రీకారం చుట్టినమన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**– మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

అమరచింత, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో మరియు నాగల్ కడ్మూర్ గ్రామంలో మహాలక్ష్మి పథకాన్ని(మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్) కార్యక్రమాన్ని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో మీకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటిలను ఒక్కొక్కటిగా ప్రారంభిస్తుంది. గడచిన ఈ కొద్ది కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్స్ వరకు కరెంట్, అర్హులకు 2 లక్షల రుణమాఫీ మొదలగు వంటివి ప్రారంభించింది. అందులో భాగంగానే నేడు అభయహస్తం కార్యక్రమం ద్వారా కేవలం 500 రూపాయలకే ఎల్.పి.జి సిలిండర్ ను అందించాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం యొక్క లక్ష్యం మహిళా సాధికారత, ముఖ్యంగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిపై ఆర్థిక భారం తగ్గించడం మరియు వారికి కాలుష్యరహిత వంట మాధ్యమాన్ని అందించడం ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యం అని తెలియజేశారు. ఈ పథకంలో అందరినీ లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరిగిందనీ తెలిపారు. “గత 3 సంవత్సరాలుగా ఒక్కో కుటుంబానికి సగటుగా ఎన్ని సిలిండర్లు వినియోగం అవుతున్నాయన్నదాన్ని ఆధారంగా తీసుకుని



సంవత్సరానికి సరిపడ సిలిండర్ లను ప్రభుత్వం కేవలం 500/– రూపాయలకే అందించనుందని తెలియజేశారు. మీకు రావాల్సిన గ్యాస్ సబ్సిడీ డబ్బులు ప్రభుత్వమే నేరుగా మీ గ్యాస్ సిలిండర్ అకౌంట్ కు జతచేయబడిన బ్యాంక్ అకౌంట్ లో కేవలం 4 రోజులలో జమ చేస్తుందని తెలియజేశారు. ఈ మధ్య జరిగిన సి ఎల్ పి సమావేశంలో సబ్సిడీ డబ్బులు జమ చెయ్యడం కంటే కూడా, 500 కే సిలిండర్ ను అందించాలని సూచించారని తెలిపారు. ఈ విషయాల్లో ఏమైనా అవకతవకలు జరుగుతున్నట్లయితే 1967 లేదా 180042500333 పోన్ నంబర్లకు సంప్రదించగలరు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత సంఘం చైర్మన్ కేశాం నాగరాజ్ గౌడ్, జిల్లా నాయకులు అయుబ్ ఖాన్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ మండల అధికారులు, మండల నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మంచినీటి సరఫరా సహాయకులకు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే

నారాయణ్ పేట జిల్లా,ప్రతినిది, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లాలోని మక్తల్ మండల ఎంపిడిఓ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన గ్రామ మంచినీటి సరఫరా సహాయకులకు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో మంచి నీటి సరఫరా విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగొద్దని కోరారు. మంచి నీటి సరఫరా విషయం లో ఏమైనా సమస్యలు ఉంటే వ్రాసి పెట్టుకొని తిరిగి నాలుగవ రోజు జరిగే శిక్షణ కార్యక్రమానికి నేను వచ్చినప్పుడు నా దృష్టికి తీసుకురావా లని అన్నారు.



తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటికి మంచి నీటిని అందిం చడం కోసం పోయిన ఈ వేసవి కాలంలో దాదాపు 2కోట్ల రూపాయ లతో ప్రతి గ్రామానికి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుందని తెలియజేశారు.

# మున్సిపాలిటీ కేమో తారు.. సామాన్య ప్రజలకేమో గుంతలు రోడ్లు

**- మున్సిపాలిటీ, పలు వార్డులు లో రోడ్లు డ్రైనేజీ విద్యుత్ లైన్ వేయించాలి**

**- సామాన్లులు నివసించే విధంగా సౌకర్యాలు కల్పించారు**

**- రోడ్లపై నాటు వేస్తూ నిరసన**



నేరేడుచర్ల, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): స్థానిక నేరేడుచర్ల మున్సిపాలిటీల పరిధిలోని పాత నేరేడుచర్ల నుండి కనకదుర్గమ్మ టెంపుల్ కి వెళ్లే 50 ఫీట్ల రోడ్డుపై నాట్లు వేయించి తమ నిరసన తెలియజేసిన అనంతరం నియోజకవర్గ బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఏలుబడి ఎలా ఉన్నదో. నేరేడుచర్ల పరిపాలన కూడా అట్లే ఉన్నదని మున్సిపల్ కమిషనర్,చైర్మన్, మరియు కౌన్సిలర్లు వెళ్లే మున్సిపల్ రోడ్డు మొత్తం తారు రోడ్లు వేయించుకొని సామాన్య ప్రజలు వెళ్లే రోడ్డును నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు ఎంత దుర్భర పరిస్థితి ఏదుర్కుకుంటున్నారో అర్థం కావాలని ఈ నిరసన చర్య చేపట్టామని, ఇంత దుర్మార్గమైన రోడ్డు సూర్యాపేట జిల్లాలో కంచు కాగడా పట్టి వెతికినా ఎక్కడ కనిపించదని ఆయన వాపోయారు. మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు కోట్ల రూపాయల నిధులు తెస్తున్నామని మున్సిపాలిటీ అభివృద్ధి తమ ధ్యేయయమని తరచు ఆర్భాటంగా ప్రకటనలు చేస్తున్నారని, మరి కోట్ల రూపాయలు ఏమవుతున్నాయని ఆయన ప్రశ్నించారు తక్షణమే మున్సిపాలిటీ కమిషనర్,చైర్మన్ వైస్ చైర్మన్ గౌరవ కౌన్సిలర్లు తక్షణమే ఈ రోడ్డును పరిశీలన చేసి రోడ్డు పునర్నిర్మాణం కొరకు చర్యలు చేపట్టాలని తాము ప్రధానంగా డిమాండ్ చేస్తున్నామని ఎందుకు ఈ రోడ్డుకు ఈ దుస్థితి దాపురించిందో నేరేడుచర్ల పట్టణ ప్రజలకు ఈ వార్డు ఓటర్లకు సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టణంలో ఇంకా సగం రోడ్లకు సిసి రోడ్ల సౌకర్యం లేదని డ్రైనేజీ సౌకర్యం లేదని పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్న నేరేడుచర్లను విద్యా వైద్యం సామాన్య ప్రజలకు అందించాలి పట్టించుకునే నాధుడు లేడని నేరేడుచర్ల రోడ్ల విషయంలో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని అన్ని రుజువు చేస్తామని ఆయన తెలిపారు, కార్యక్రమంలో రాజీవ్ సోసైటీ చైర్మన్ బాదే నాగరాజు అడ్వకెట్ చిత్రం విశ్వనాదం, కర్రీ సతీష్ రెడ్డి, తక్కెల్ల నాగార్జున, సత్యనారాయణ, గోపి, రవి లీలా,జానకమ్మ,యాదమ్మ, ఉమ. పద్మావతి హుస్కేనమ్మ, ఉమారాణి, 3వార్డ్, 11వార్డ్, నివాస గృహాల ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టు ఫోరమ్ కరపత్రాలు ఆవిష్కరించిన

**వనపర్తి శాసనసభ్యులు తూడిమేగా రెడ్డి**



పెబ్బేరు, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): ఈనెల 27వ తేదీ శుక్రవారం రోజున హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే దళిత జర్నలిస్టు ఫోరమ్ రాష్ట్ర చైతన్య సభ కరపత్రాలను పెబ్బేరు స్థానిక మార్కెట్ యార్డులో వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు, దళిత జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు అన్నారు. దళితులంతా ఐక్యతతో ఉండి అన్ని రంగాలలో సమానంగా ముందుకు రానించారని సూచించారు. దళిత జర్నలిస్టుల హక్కులను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మార్కెట్ యాడ్ నూతన చైర్మన్ గౌని ప్రమోదినీ రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ, మార్కెట్ డైరెక్టర్లు, దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు గోరేటి రమేష్, నలవాలా విజయ్, పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్, దళిత జర్నలిస్టు పోరం ఉమ్మడి మండలాల అధ్యక్షులు గాడిమూడి మన్యం, జర్నలిస్టులు నజీర్, అబ్దుల్ హుస్సేన్, పెద్ది బాలరాజు, అతిఖ్ పాషా, నందీశ్వర్, ఎం రాములు, వై రాములు, కుమార్, తదితరులు పాల్గొన్నారు

# జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కరించుకోవాలి

**♦ రాజి మార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని నాటుకోవాలి**

**♦ జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో సెప్టెంబర్ ఇరవై ఎనిమిదవ తారీఖున నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులను



పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ గౌరవనీయులు పి. నారాయణ బాబు సూచనలు చేశారు. జడ్జి మాట్లాడుతూ ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజి మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని మనసులో నాటుకోవాలని తెలిపారు, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. వివిధ కేసుల్లోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి పేర్కొన్నారు.

# అబ్కారి అధికారుల ఆధ్వర్యంలో 34 లీటర్ల గుడుంబా పట్టివేత

**పలువురిపై కేసు నమోదు.. 4 ద్విచక్ర వాహనాల స్వాధీనం**



సూర్యాపేట జిల్లా, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): హుజుర్నగర్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో అబ్కారి అధికారులు అక్రమంగా నాటు సారా తరలిస్తున్న వారిని పట్టుకొని కేసు నమోదు చేసారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జిన్నా నాగార్జున రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మట్టంపల్లి మండలం కొత్త తండా కి చెందిన భూక్యా వసారాం అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం ప్యాషన్ ప్రో సుమారు 16 లీటర్ల సారా తరలిస్తూ ఉండగా సారాతో పాటు వాహనంను మట్టంపల్లి వద్ద పట్టుకున్నామని అదే కొత్త తండాకి చెందిన బానోత్ బాల అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై సుమారు 4 లీటర్ల సారా తరలిస్తూ ఉండగా సారా తో పాటు వాహనం హీరో స్ప్లెండర్ ను చిత్రియాల వద్ద పట్టుబడి చేసినట్లు, చింతలపాలెం మండలం పీకలనాయక్ కి చెందిన బానోతు సక్రూ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం హీరో గ్లామర్ పై తరలిస్తూ ఉండగా సారాతో పాటు వాహనంను తమ్మరం వద్ద పట్టుకున్నట్లు, అదేవిదంగా మట్టంపల్లి మండలం రఘునాథపాలెంకి చెందిన హసన్ మీరా అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం ఎచ్ ఎఫ్ డీలక్స్ పై సుమారు 10 లీటర్ల సారా తరలిస్తూ ఉండగా సారాతో పాటు వాహనంను మట్టంపల్లి పట్టుకొని ఆయా వ్యక్తుల వాహనాలు సీజ్ చేసి నిందితుల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ ఐ లు జగన్మోహన్ రెడ్డి ,దివ్య, సిబ్బంది నాగరాజు, రవి,కుమార్ , రుక్మ రెడ్డి, ధనుంజయ్,అంబేద్కర్, బాలు పాల్గొన్నారు.





# ప్రమాదాలకు నిలయంగా మారిన వైన్ షాప్

**- వైన్ షాపును తొలగించాలి**

**- అమరచింత తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత**




అమరచింత, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత పట్టణ కేంద్రంలో ప్రధాన రహదారిపై ఉన్న వైన్ షాపును తొలగించాలని మంగళవారం రోజు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఈ శ్యాంసుందర్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ లు మాట్లాడుతూ అమరచింత పట్టణంలోని ప్రధాన రహదారి ప్రక్కన వైన్ షాప్ ఉండడంతో రోజు నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో వరుస ప్రమాదాలతోనూ అట్టుగా ప్రయాణించే ప్రయాణికులకు కూడా తీవ్ర ఆటంకంగా మారిందని ప్రక్కనే పెట్రోల్ బంకు చికెన్ మటన్ చేపల దుకాణాలు ఏర్పడడంతో నిత్యం రద్దీగా ఉండడంతో ప్రమాదాలు పేర్చు మీరు పోతున్నాయని వారు అన్నారు. వైన్ షాపును తరలించాలని పట్టణంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేసి స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ప్రధాన రహదారి ప్రక్కల ఉన్న వైన్ షాపును మార్చాలని లేనిచో సంఘంల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు ఎస్. విజయ్, ఎస్సీ అరుణ్, నేపాల్, వినోద్, మహమ్మద్ యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలి

**ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



ములుగు జిల్లా, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ నెట్ 2.0 పై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదు పై చేపట్టిన ఇంటింటి సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90 శాతం పైగా ఇంటింటి సర్వే పూర్తయిందని, సెప్టెంబర్ 28 నాటికి 100శాతం ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ ఉన్న ఓటర్ నమోదు సంబంధించి ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సీ.ఈ.ఓ ఆదేశించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు నోటీసు జారీ చేసి నిర్దేశిత ప్రోసిద్యూర్ ఫాలో అయిన తరువాత తొలగించాలని అన్నారు. ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చుని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదు సంబంధించిన అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. నూతన ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సమర్పించాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్, ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లను అప్ లోడ్ చేయాలని అన్నారు. బి.ఎల్.ఓ యాప్ వినియోగం పై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29 ముందు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. మెదక్ – నిజామాబాద్ – అదిలాబాద్ – కరీంనగర్ జిల్లాల గ్రాడ్యుయేట్స్, టీచర్లు, ఖమ్మం నల్గొండ జిల్లాల టీచర్ల శాసనమండలి సభ్యుల నియోజకవర్గ స్థానాలకు ఎన్నిక కోసం సెప్టెంబర్ 30న, పబ్లిక్ నోటీస్ జారీ చేసి ఓటర్ నమోదు చేయుడం జరుగుతుందని అన్నారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రీజనల్ కో ఆర్డినేటర్ కార్యాలయం జిల్లాలోనే ఉంటుంది

**- ప్రజల ప్రయోజన దృశ్య సబ్ ఆర్సీఓ ఆఫీస్ ములుగులో ఏర్పాటు చేస్తున్నాం**

**- తప్పుడు ప్రచారం పై స్పందించిన రాష్ట్ర మంత్రి సీతక్క**



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా మరియు మహబూబాబాద్ జిల్లాలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తా, మహబూబాబాద్ జిల్లా లోని గిరిజన రీజనల్ కో ఆర్డినేటర్ (%=జూ%) కార్యాలయం ములుగుకు తరలిస్తున్నారు అని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు తప్పుడు ప్రచారాలు నమ్మద్దు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ములుగు లో సబ్ RCO కార్యాలయం ఏర్పాటు చేస్తున్నాం సబ్ RCO కార్యాలయం ఏర్పాటు తో ఇటు భూపాలపల్లిజిల్లా తో పాటు, ములుగు ప్రాంతాల ప్రజలకు ఉపయోగ పడుతుంది కొంత మంది వ్యక్తులు పని కట్టుకొని మహబూబాబాద్ నుండి RCO కార్యాలయంను ములుగు తీసుకుపోతున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు ప్రజలెవ్వరు ఇది నమ్మవద్దు అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు,అధికారులను అందుబాటులోకి తీసుకురావడం కోసం నా ప్రయత్నం ఉంటుంది అంతే తప్ప వేరే కాదని అభివృద్ధి విషయములో ములుగు జిల్లా నే కాకుండా మహబూబాబాద్ మరియు రాష్ట్ర అభివృద్ధిలో నేను పాలుపంచుకుంటానని మంత్రి వర్యులు సీతక్క అన్నారు.

# సీజనల్ వ్యాధులపై ఆరోగ్య శిబిరం

**డాక్టర్ సంతోష్ కుమార్**



గరిడేపల్లి, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): సీజనల్ వ్యాధులపై ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు హెచ్ డబ్ల్యు సి డాక్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామంలో సీజనల్ వ్యాధుల వల్ల ఇబ్బందులు పడుతున్నా తరుణంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న తల,నడుం,కాళ్ళు, చేతులు నొప్పులు మరియు వాపులు దగ్గు, జలుబు, టైఫాయిడ్ మలేరియా, డెంగ్యూ జ్వరాలు మొదలైన వివిధ రకాల సీజనల్ వ్యాధులు వాళ్ల ఇబ్బంది పడుతున్నందున మెడికల్ క్యాంపు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు వ్యాధుల ప్రబలు పడకుండా ఇండ్లు శుభ్రంగా ఉంచి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం బిపి, షుగర్ పరీక్షలు చేసి మందులు ఇచ్చి మరియు అభ కార్డులు జనరేట్ చేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మల్లారెడ్డి,అంబటి బాల్ రెడ్డి, కందుల వెంకట్ రెడ్డి, అనంతు కోటయ్య, శ్రీను,ఏఎన్ఎం ఎం. విజయ, ఆశ వర్కర్లు కె.స్వర్ణ,కె భవాని, పిబూబమ్మ,సిహెచ్ వెంకటమ్మ, ఎం లక్ష్మి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్కూలు లో మత ప్రచారం..ఉద్రిక్తత

హైదరాబాద్: జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పరీక్ష వివాదానికి దారి తీసింది. తల్లిదండ్రులు నిరసనకు దిగి పాఠశాల యాజమాన్యం తో వాగ్వాదానికి దిగడంతో సైదాబాద్ కెఎల్ఎమ్ పాఠశాల వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివరాలు ఈ విధంగా ఉన్నాయి... మాహ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని జమాతే ఇస్లామీ హింద్ వారు క్విజ్ పోటీలు నిర్వహించారు. కెఎల్ఎమ్ పాఠశాలలోనూ నిర్వహించి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అయితే పరీక్ష లో అన్ని ఇస్లాంకు సంబంధించిన ప్రశ్నలు ఉండటం తల్లిదండ్రులకు ఆగ్రహం తెప్పించింది. స్కూల్ లో మత బోధన చేస్తూ విద్యార్థులను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని బిజెపి నేతలు ఆరోపించారు. స్కూల్ సిబ్బంది వాగ్వాదానికి దిగారు చివరకు పలువురు బీజేపీ నాయకులతో కలిసి నిరసనకు దిగారు. దాంతో సైదాబాద్ లో కొంత సేపు ఉద్రిక్త నెలకొంది. పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితులు చక్కదిద్దారు.

# నేడే రాష్ట్ర మంత్రులు రాక ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న



## దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కొత్తకోట మండలం శంకర్ సముద్రం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సంబంధించి కనాయపల్లి శంకర్ సముద్రం పర్యటించేందుకు తెలంగాణ రాష్ట్ర మంత్రులు జిల్లా ఇన్చార్జ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టూరిజం అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విచ్చేస్తున్న సందర్భంగా అధికారులతో కలిసి అక్కడ ఏర్పాట్లను పరిశీలించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలను ప్రారంభించిన మక్తల్ ఎమ్మెల్యే

## సీసీ కెమెరాల వల్ల నేరాలు నియంత్రించవచ్చు
## ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
## మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి





అమరచింత, సెప్టెంబర్ 24 ( తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మండలం నాగల్ కడుమూర్ గ్రామంలో గ్రామ ప్రజలు మరియు దాతల సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి,ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల నేరాలు నియంత్రించవచ్చని ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని గ్రామంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రపత్రకు సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడతాయని కావున ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత కార్మిక విభాగ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజుగౌడ్, అమరచింత ఎస్సై సురేష్, నాయకులు పోలీసు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు



మిర్యాలగూడ, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): భారత రాష్ట్రలు రాజధానులను 15.8 సెకండ్లలో చెప్పి వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్నాడు ఈ నాలుగవ తరగతి చదువుతున్న 8 సంవత్సరాల బుడతడు మిర్యాలగూడ పట్టణంలోని మ్యాక్స్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ నవీన్ కుమార్, శ్వేత కుమారుడు రాపర్తి మధు శ్రీరామ్ అంతకు ముందు ఉన్న 19 సెకండ్ల రికార్డును అధికమించి కేవలం 15.8 సెకండ్లలో చెప్పడంతో చోటు దక్కించుకున్నట్లు నవీన్ కుమార్ తెలి పారు. చిన్నతనంలో ఇంతటి ప్రధమ కనపరిచిన మను శ్రీరామ్‌కు పలువురు అభినందనలు తెలిపారు

# నేరేడుచర్ల మండలంలో దారి దోపిడి వ్యక్తిపై దాడి



నేరేడుచర్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలంలో సిరికొండ నవీన్ తండ్రి శ్రీనివాసులు వయసు 31 సంవత్సరాలు కులం కుమ్మరి వృత్తి వ్యాపారం నివాసం కల్లూరు గ్రామం అనే అతను నేరేడుచర్లలోని మున్సిపాలిటీ రోడ్డు నందు శ్రీ మహాలక్ష్మి ట్రేడర్స్ పేరుతో పెయింటింగ్ షాప్ నడుపుతున్నాడు రోజు మాదిరిగానే నిన్న నేరేడుచర్ల లోని తన షాప్ కు వచ్చి రాత్రి సమయంలో షాప్ బంద్ చేసుకొని వచ్చిన కలెక్షన్ డబ్బులు 8000 రూపాయలు తన యొక్క పాయింట్ జేబులో పెట్టుకుని బండిపై తన గ్రామానికి అనగా కల్లూరు గ్రామానికి వెళ్ళుచుండగా మార్గం మధ్యలో గల పెంచికలదిన్నె గ్రామ శివారు దగ్గరకు వచ్చేసరికి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బండిపై వచ్చి కల్లూరు వెళ్ళేది ఇటు వైపేనా అని, దారి చూపించు అని నవీను అడగగా నవీన్ తన యొక్క బండిని ఆపి ఇటువైపే వెళ్లేదని దారి చూపించినాడు అంతలోనే బండి దిగి ఒక వ్యక్తి ఎక్కడికి వెళుతున్నావ్ రా అని చేతితో మూతిపై గుద్దగా మూతికి రక్త గాయం అయినది అందులోనే వేరొక బండిపై మరో ఇద్దరు వ్యక్తులు వచ్చి నలుగురు కలిసి గట్టిగా పట్టుకుని పాయింట్ జేబులో ఉన్న ఎనిమిది వేల రూపాయలు గుంజుకొని వారి బండ్లపై కొంచెం దూరం వెళ్లి మరల తిరిగి వెనకకు వచ్చి నవీన్ జేబులో ఉన్న రియల్ మీ సెల్ ఫోన్ను గుంజుకొని నేలమీద గట్టిగా వేసి పగలగొట్టి ఈ విషయం ఎవరికైనా చెప్తే చంపుతామని బెదిరించి వారు అక్కడి నుంచి వెళ్ళిపోయినారు అని దరఖాస్తు ఈరోజు ఇవ్వనైనది అట్టి దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినది

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



నారాయణ్ పేట జిల్లా, ప్రతినిధి, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా లోని మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేసిన స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, ఈ సందర్భంగా వారు అక్కడి ఉద్యోగులను ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఒక్కో నెలలో దాదాపుగా ఎన్ని ప్రసవాలు ఆసుపత్రిలో జరుగుతున్నాయి, ఎంత మంది గర్భిణీలను ప్రసవాల కొరకు జిల్లా ఆసుపత్రికి పంపిస్తు న్నారని అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులకు సమయానికి ఆసుపత్రిలో ఉంటున్నారా, 24 గంటలు ప్రజలకు సేవలను అందిస్తు న్నారా అని పలు అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. సమయా నికి ఆసుపత్రి కి రాని ఉద్యోగులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉద్యోగుల హాజరును పరిశీలించారు. ఒక ఉద్యోగి పని సమయం అయిపోయినా ఇంకో ఉద్యోగి వచ్చి విధుల్లో చేరేవరకు విధులోంచి వెళ్లొద్దని కోరారు. ప్రభుత్వం తరుపున స్థానిక ఎమ్మెల్యేగా నా వంతు కృషి తప్పకుండా ఆసుపత్రి అభివృద్ధిపై ఉంటుందని అన్నారు. పని చేస్తున్న ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురా వాలని అన్నారు. రోగులకు చికిత్స అందించడంలో ఎలాంటి జ్యాపం జరగకూడదని సూచించారు. ఆసుపత్రికి ఇంకా కావాల్సిన పరికరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి ,మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్-2 లో ఘనంగా పోషణ మాసం



నేరేడుచర్ల, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల అంగనవాడి సెంటర్- 2 లో పోషణ మాసం ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమానంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్యలక్ష్మి గర్భిణీ స్త్రీ బాలింతలకు ఒక్కపూట సంపూర్ణ ఆహారం గురించి మరియు బాలామృతం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్ ఎస్ ఉపేంద్ర ఆయాలు గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్‌కోడ్‌లు రద్దు చేసేదాకా పోరాటం

- మోడీ సర్కారు వెనక్కి తగ్గాల్సిందే
- రాష్ట్ర సర్కారు అసెంబ్లీలో తీర్మానం చేయాలి

: బ్లాక్‌డే నిరసన కార్యక్రమంలోకేంద్ర కార్మిక సంఘాల నేతలు



హైదరాబాద్: లేబర్ కోడ్‌లను రద్దు చేసే దాకా మోడీ సర్కారుపై తమ పోరాటం కొనసాగుతుందని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల నేతలు నొక్కిచెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కి తగ్గాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌ల అమలు చేయబోమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని సెంట్రల్ లేబర్ కమిషనర్ ఆఫీస్ ఎదుట కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనక్‌ప్రసాద్, నాగన్న(ఐఎన్‌టీయూసీ), పాలడుగు భాస్కర్, జె.వెంకటేశ్, ఎస్వీ.రమ, పి.జయలక్ష్మి, వెంకటేశ(సీఐటీయూ), వెంకటేశ్(ఏఐటీయూసీ),రెబ్బారామారావు(హెచ్ఎంఎస్),ఎమ్‌కే.బోస్ (టీఎన్‌టీయూసీ),ఎస్ఎల్.పద్మ(ఐఎఫ్టీయూ), శివబాబు(ఐఎఫ్‌టీయూ), మారన్న(బీఆర్‌టీయూ), అరుణక్క(ఐఎఫ్‌టీయూ), నాగేశ్వర్‌రావు(సీజీసీ), వెంకట్రామయ్య(బెఫి), భాను(ఫార్మారంగం), థామస్‌రెడ్డి(ఆర్టీసీ జేఏసీ), తదితర రంగాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేట్ సంస్థల ఒత్తిడితో కేంద్రంలోని మోడీ సర్కారు కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. లేబర్‌కోడ్‌లు కార్మికుల పాలిట ఉరితాళ్లుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. కోడ్‌లతో సమ్మె పెట్టుకునే హక్కు, పనిగంటలు, అక్రమ తొలగింపులు, మహిళా కార్మికుల హక్కులు, ఆరోగ్యం, సంక్షేమం, తదితర ప్రాథమిక హక్కులు హరించబడుతాయని వివరించారు. దీని ఫలితంగా లక్షలాది మంది కార్మికులు తమ ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదముందని వాపోయారు. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్‌తో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి వాటిని కార్పొరేట్లకు కట్టబెట్టే పనిలో మోడీ సర్కారు ఉందని విమర్శించారు. మన దేశం ఆర్థికంగా నిలదొక్కుకోవడంలోనూ, ప్రపంచ దేశాల ముందు సగర్వంగా తలెత్తుకునేలా చేయడంలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర మరువలేనిద న్నారు. అలాంటి వాటిని ఎలా నిర్వీర్యం చేస్తారని నిలదీశారు. ప్రభుత్వ బ్యాంకులు, ఎల్ఐసీ లాంటి బీమా సంస్థల వల్ల ప్రజాధనానికి భద్రత లభిస్తున్నదనీ, ఇప్పుడు వాటినీ నిర్వీర్యం చేసే పనికి కేంద్రం పూనుకున్న దని విమర్శించారు. కేంద్రం విధానాలను విడివిడిగా తిప్పికొట్టలేమనీ, దానికి ఐక్యపోరాటాలే సరైన మార్గమని నొక్కి చెప్పారు.

# తిరుమల తిరుపతి లడ్డు అపవిత్రత

## కొండగట్టుకు పాదయాత్రగా పలువురు యువకులు

జగిత్యాల: తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదం అపవిత్రతకు గురైందన్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పవిత్రమైన లడ్డును అపవిత్రం చేసిన వారిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల కు చెందిన పలువురు యువకులు జిల్లా కేంద్రంలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం పలువురు యువకులు పాదయాత్రగా జగిత్యాల నుండి ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు దేవస్థానానికి బయలుదేరారు.

# ఆర్టీసీ బస్సులో మందేసీ?..చిందేసీ ?

మహబూబాబాద్: ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చాల్సిన ఆర్టీసీ అధికారులే బస్సులో మందు పార్టీ చేసుకున్నారు. పనిలో పనిగా చిందులేసారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు ఆర్టీసీ డిపో పరిధిలో జరిగిన ముచ్చట. వివరాల్లోకి వెళ్తే...మొన్న టిజిఎస్ ఆర్టీసీ యూనియన్ పిలుపు మేరకు హైదరాబాద్ ఇందిర పార్క్ వద్ద ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ధర్నాకు పిలుపునిచ్చారు. ఈ ధర్నాకు తెలంగాణ నలుమూలల నుండి ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. ఇందులో భాగంగానే తొర్రూరు డిపో నుండి 10 మంది ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. తిరిగి హైదరాబాద్ నుండి తొర్రూరు వెళ్ళే క్రమంలో మందు షాపు కాడ ఆ మద్యం, మంచింగ్ కు. ముక్క గ్లాసులు, నీళ్లు తీసుకున్నారట. ఇంకేముంది బస్సులో వెనక సీట్లలో మందు కార్యక్రమం షురూ చేసారు. ఇందులో ఆ బస్సు కండక్టర్ కూడా ఉన్నాడు. ఇంతలో బస్సులో ఉన్న ప్రయాణికులకు మందు వాసన గప్పున రాగానే, ప్రయాణికుల్లో ఒకరు లేచి బస్సులో చిన్నపిల్లలు ఉన్నారని అభ్యంతరం చెప్పాడు. అంతే, కండక్టర్ ప్రయాణికులపై విరుచుకు పడ్డాడు. తతంగమంతా వీడియో తీసారు. సంబంధిత అధికారులు స్పందించి అట్టి మందుబాబులకు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్, గులాబీ మధ్య.. బీజేపీ

హైదరాబాద్: నీరు పల్లమెరుగు.. నిజము దేవుడెరుగు'.. అనేది సామెత. కానీ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరు నేతల తీరు చర్చనీయాంశం అయింది. ప్రభుత్వాలతో వారు వారు పొట్లాడకుండా మధ్యలోకి మరో పార్టీని లాగుతుండడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇరు రాష్ట్రాల్లోనూ ఇదే తరహా రాజకీయం నడుస్తుండడం వెనుక కారణాలు ఏమై ఉండొచ్చు అన్న సందేహాలు వినిపిస్తున్నాయి. వారు ఆరోపిస్తున్న వాటిలో నిజమెంతో తెలియదు కానీ.. మధ్యలోకి కేంద్రాన్ని లాగుతుండడం గమనార్హం.ఏపీలో ఏ చిన్నపాటి ఇష్యూ జరిగినా మాజీముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మధ్యలోకి బీజేపీని లాగుతున్నాడు. చంద్రబాబుపై ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నిస్తున్నాడు. ఆయనను ఎందుకు ప్రశ్నించడం లేదని అంటున్నాడు. ప్రతీ అంశంలోనూ ఆయన దీనినే ఫాలో అవుతున్నాడు. ఒకవిధంగా ఆయన బీజేపీని రాజకీయంగా బ్లాక్ మెయిల్ చేస్తూ వస్తున్నాడు. అయితే.. నిన్నటికి నిన్న కేటీఆర్ చేసిన రాజకీయం కూడా అలానే ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ కొనసాగు తోంది. ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసేందుకు నిర్ణయించారు. ఇంటింటికీ నీరు అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. అయితే.. తెలంగాణ రాష్ట్రం ఇందుకోసం టెండర్లు ఆహ్వానించింది. ఆ టెండర్లు సూదిని సృజన్ రెడ్డి అనే వ్యక్తి దక్కించుకున్నాడని కేటీఆర్ ఆరోపించాడు. అయితే.. ఆ సృజన్ రెడ్డి స్వయానా సీఎం రేవంత్ రెడ్డి బావమరిది అని ఆరోపించాడు. రేవంత్ నేతృత్వంలో వేల కోట్ల అవినీతికి తెరతీశాడని సంచలన ఆరోపణలు చేశాడు. అంతేకాదు.. మరో అడుగు ముందుకేసి టెండర్లను వెంటనే రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశాడు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపేయాలని కోరాడు. ఆయనను సీఎం పదవి నుంచి దింపడానికి ఈ ఒక్క అవినీతి చాలంటూ చెప్పుకొచ్చాడు. దీనిపై వెంటనే బీజేపీ నేతలు కూడా స్పందించాలని, కేంద్రం ద్వారా విచారణ జరిపించాలని డిమాండ్ చేశాడు. అయితే.. కేటీఆర్ వ్యాఖ్యలను విన్న బీజేపీ నేతలు ఏం మాట్లాడాలో తెలియక సతమతంలో పడ్డారు.వాస్తవానికి.. సృజన్ రెడ్డి అనే వ్యక్తి రేవంత్ సతీమణి తమ్ముడు అయితే ఆయన హయాంలో జరిగిన అవినీతిని కేటీఆర్ బయటపెట్టాలి. ఆధారాలతో సహా నిరూపించాలి. అలా కాకుండా ఎంతసేపూ ముఖ్యమంత్రి బావమరిదికి కాంట్రాక్ట్ ఇచ్చారని ఆరోపిస్తూ వచ్చాడు. ఆయనకు కాంట్రాక్ట్ ఇచ్చారు కాబట్టి అందులో అవినీతి జరిగిందంటూ ఆరోపించాడు. దీంతో కేటీఆర్ రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఆధారాలతో సహా బయటపెడితే కేంద్రం ఆటోమెటిక్‌గా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటుంది కదా..! దానికి బీజేపీ నేతల వరకూ ఎందుకు..? అని ప్రశ్నలు వస్తున్నాయి. పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్‌కు ఆ మాత్రం తెలియదా అని అంటున్నారు.కేటీఆర్ ఆరోపిస్తున్నట్లు రేవంత్ బంధువుకు కాంట్రాక్టు దక్కిందే అని అనుకుంటే.. మరి పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో వారి వారి బంధువులకు ఎంత మందికి కాంట్రాక్టులు ఇవ్వలేదు..! కేసీఆర్, కేటీఆర్ బంధువులకు లెక్కలేనన్ని కాంట్రాక్టులు దక్కాయనేది చాలా వరకు ఉన్న ఆరోపణలు. అంటే.. 'మందిది మంగళవారం మనది సోమవారం' అన్నట్లుగా కేటీఆర్ వ్యవహారం నడుస్తోందన్న అభిప్రాయాలూ వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉంటే.. తమ హయాంలోనే రాష్ట్రవ్యాప్తంగా మిషన్ భగీరథ అమలు చేసి ఇంటింటికీ నల్లాలు పెట్టామని బీఆర్ఎస్ గంభీరంగా ప్రకటిస్తూ వచ్చింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వేళ కూడా కేసీఆర్ అదే ప్రచారం చేశారు. మరి ఇప్పుడు కేటీఆర్ ఆరోపణలు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ నల్లాలు పెట్టామని బీఆర్ఎస్ భావించినప్పుడు.. మళ్లీ పనులు మిగిలిపోయాయని రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు నిర్వహిస్తోందంటే దేనికి అర్థం..!

# పోలీసులపై ఎమ్మెల్యే జిఎంఆర్ ఫైర్..

- స్థానిక పోలీసులపై డీజీపీకి ఫిర్యాదు చేస్తాం

సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు కేంద్రంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడోత్సవాళ్లకు భద్రత కల్పించాలని పోలీసులను కోరితే.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కానిస్టేబుల్ ను సైతం పంపించలేదని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్థానిక పోలీసులపై ఫైర్ అయ్యారు. పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వారం రోజుల క్రితమే సంబంధిత శాఖ అధికారులు భద్రత కల్పించాలని పోలీసులకు రాతపూర్వకంగా దరఖాస్తు చేసుకున్నారని.. ఈరోజు ఉదయం సైతం భద్రతపై పోలీసులను సంప్రదించినప్పటికిని స్పందించకపోవడం వారి నిర్లక్ష్య ధోరణికి పరాకాష్ట అన్నారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని 26 మండలాల నుండి 500 మంది బాలికలు, 500 మంది బాలురు క్రీడోత్సవాలకు హాజరవుతున్న సమయంలో.. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై లేదా అని ప్రశ్నించారు. వారం రోజులపాటు జరిగిన క్రీడోత్స వాల్లో ఎటువంటి సంఘటన జరిగిన స్థానిక డిఎస్పి, సీఐలదే బాధ్యత అన్నారు. ఈ అంశంపై రాష్ట్ర డిజిపి కి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# కూకట్ పల్లిలో హైడ్రా కూల్చివేతలు

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో హైడ్రా ఆధ్వర్యంలో కూల్చివేతలు కొనసాగుతున్నాయి కూకట్ పల్లి నల్లచెరువులోని ఆక్రమణలు అన్నీ హైడ్రా ఆధ్వర్యంలో కూల్చేస్తున్నారు. నల్ల చెరువు మొత్తం విస్తీర్ణం 27 ఎకరాలుగా ఉండేదని.. ఇందులో ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్), బఫర్ జోన్‌లో ఏడు ఎకరాలు ఆక్రమణకు గురైనట్లుగా హైడ్రా అధికారులు గుర్తించారు.బఫర్ జోన్‌లోని నాలుగు ఎకరాల్లో దాదాపు 50కిపైగా పెద్ద పెద్ద భవనాలు, అపార్ట్ మెంట్లు నిర్మించినట్లుగా అధికారులు గుర్తించారు. ఎఫ్‌టీఎల్‌లోని మూడు ఎకరాల్లో 25 భవనాలు, 16 షెడ్లు ఉన్నట్లుగా అధికారులు చెబుతున్నారు. అయితే, భవనాల్లో నివాసం ఉంటున్నందున వాటి జోలుకు పోకుండా దాదాపు 16 షెడ్లను హైడ్రా కూల్చివేసింది. కూల్చివేతలు జరుగుతున్నందున అక్కడ భారీగా పోలీసులు మోహరించారు.హైదరాబాద్ చెరువులు, కుంటల పరిరక్షణ కోసం ప్రయత్నిస్తున్న హైడ్రా తాజాగా సంగారెడ్డి జిల్లాపై ఫోకస్ చేసింది. దీనికి సంబంధించి జిల్లాలోని అమీన్ పూర్ మండలంలోని పలు ప్రాంతాల్లోని ప్రభుత్వ భూముల్లో నిర్మించిన భవనాలు, ఆక్రమణలను హైడ్రా అధికారులు శనివారం పరిశీలన చేశారు. కిష్టారెడ్డిపేటలో దర్గా పక్కన ప్రభుత్వ స్థలంలో నిర్మించిన 3 భవనాలను అధికారులు చూశారు. పూర్తి సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు.ఆ తర్వాత పటేల్ గూడలోని సర్వే నెంబర్ 12లో ఇళ్లను, ఐలాపూర్ గ్రామ పరిధిలోకి వచ్చే కోర్టు పరిధిలోని భూముల్లో అక్రమ నిర్మాణాలు జరిగినట్లు ఆరోపణలున్న భారీ అపార్ట్‌మెంట్లను, బీరంగూడ సంత పరిసరాల్లోని శంభునికుంటలోనూ ఆక్రమణలను హైడ్రా సిబ్బంది పరిశీలించారు. చెరువు విస్తీర్ణం, ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్), బఫర్ జోన్ల హద్దులను అధికారులు గుర్తించారు. పరిశీలన చేసిన తర్వాత మరుసటి రోజు ఉదయమే కూల్చివేత చర్యలను హైడ్రా అధికారులు మొదలుపెట్టారు.

# వెలుగులోకి కాళేశ్వరం అక్రమాలు

కరీంనగర్: బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో రూ.3 లక్షల కోట్ల తాగు, సాగు నీటి ప్రాజెక్ట్సకు ప్లానింగ్ జరిగింది. వీటిలో ఎక్కువ ప్రాజెక్టుల కాంట్రాక్టులు మేఘా సంస్థకే దక్కాయి. అయితే, ప్రభుత్వ ఇంజినీర్లతో కుమ్మక్కయి అంచనాల పెంపులో కుట్రలు జరిగాయనేది ప్రధాన ఆరోపణ. దీని స్కెచ్ అంతా మేఘా సంస్థలోనే గీశారు. గతంలో ఈఎన్సీగా పని చేసి, తర్వాత మేఘా కంపెనీలో చేరిన వెంకట రామారావు ఇందులో కీలక పాత్ర పోషించాడు. ఆనాడు ఏం జరిగింది? డిజైన్లలో మార్పులు ఎలా జరిగాయి? అంచనాల పెంపు వెనుక దాగిన రాహస్యాలు ఏంటి? ఇలా అనేక డౌట్స్‌తో ప్రభుత్వ ఇంజినీర్లపై ఇప్పుడు ప్రశ్నల వర్షం కురిపిస్తోంది పీసీ ఘోష్ కమిషన్. కాళేశ్వరంలో జరిగిన అవకతవకలపై నిజానిజాలు రాబడుతోంది. కానీ, అధికారులు దాటవేత ధోరణిలో ఉండడం అనేక అనుమానాలకు తావిస్తోంది.కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ కొనసాగుతోంది. తాజాగా క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్లు విచారణకు హాజరవ్వగా, వారిని ప్రశ్నించింది కమిషన్. మూడు బ్యారేజీలలో క్వాలిటీ కంట్రోల్ పాత్రపై ప్రశ్నల వర్షం కురిపించింది. బ్యారేజీల సైట్ విజిట్ ఎన్ని రోజులకొకసారి చేసేవారని అధికారులను అడిగింది. రెండు మూడు నెలలకొకసారి అంటూ ఒకరు, అసలు సైట్ విజిట్ చేయలేదని మరొకరు సమాధానం ఇచ్చారు. అన్నారం డిజైన్ సరిగ్గా లేదని, వరదకు తగ్గట్టుగా డిజైన్ చేయలేదని ఈఈ వెల్లడించారు. అంతకుముందు, తెలంగాణ ఇంజినీరింగ్ రీసెర్జ్ లేబొరేటరీకి చెందిన ఆరుగురు అధికారులను కమిషన్ విచారించింది. మూడు బ్యారేజీల కంటే ముందు మోడల్ స్టడీస్ కండక్ట్ చేశారా లేదా వంటి పలు అంశాలపై ప్రశ్నించింది. కానీ, జవాబులు దాటవేసే ధోరణితో ఉండడంతో కమిషన్ మండిపడుతోంది.ప్రభుత్వ ప్రాజెక్ట్ అనగానే, గవర్నమెంట్ ఆఫీసుల్లో ముందస్తు పనులు మొదలుపెడతారు. డిజైన్ల తయారీ, ఇంకా ఇతర పనులకు ప్రిపరేషన్స్ ఉంటాయి. కానీ, కాళేశ్వరం పనులు అలా కాదు. కాంట్రాక్ట్ సంస్థ మేఘా ఆఫీసులో డిజైన్ల తయారీ జరిగింది. ప్రభుత్వ అధికారులను ప్రలోభపెట్టి, భయపెట్టి తమవైపు తిప్పుకున్నారు. ఉద్యోగాలను సైతం పీకేస్తామని చెప్పి, అంతా తమకు అనుకూలంగా మార్చేశారు. దీనిని కరెక్ట్‌గా ఎగ్జిక్యూట్ చేసింది వెంకట రామారావు, శ్రీనివాస్ రెడ్డి. వీళ్లిద్దరూ మేఘా కంపెనీలో చాలా కీలకం. తమకున్న పరిచయాలతో ఇంజినీర్లు తమకు అనుకూలంగా పని చేసేలా ప్లానింగ్ అంతా పక్కాగా అమలు పరిచారు.గతంలో ఈఎన్సీగా పని చేసిన వెంకట రామారావు, రిటైర్డ్ అయిన తర్వాత నవయుగ కంపెనీలో పని చేశాడు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో ఆ కంపెనీకి మేలు జరిగేలా టెండర్లను తయారు చేయించారనే అపవాదు ఉంది. తర్వాత కొన్నేళ్లకు నవయుగ నుంచి మేఘా కంపెనీలో జాయిన్ అయ్యాడు. భారీగా లబ్ధి చేకూర్చేలా అంచనాలను పెంచడంలో ఈయన దిట్ట. ఈయన చీఫ్ ఇంజనీర్‌గా ఉన్నప్పుడు పనిచేసిన వారు 80శాతం మంది తర్వాత ప్రధానమైన పోస్టుల్లో ఉండడంతో, వారందరిని నయానో, భయానో గుప్పిట్లో పెట్టుకుని, చెప్పింది చేసేలా పని కానిచ్చేశారు. డిజైన్లలో ఇష్టం వచ్చినట్టు మార్పులు చేయించారు. నూనె శ్రీధర్, వెంకటేశ్వర్లు, మురళీధర్ రావు, హరి రామ్, అనిత, శ్రీధర్ దేశ్‌పాండే, ఇలా చాలామంది ఈయన చెప్పింది చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. అయితే, కొందరు కిందిస్థాయి ఇంజినీర్లకు ఏం తెలియకుండానే కథంతా నడిపించారని అంటున్నారు. వెంకట రామారావును విచారిస్తే, కాంట్రాక్టుల లోగుట్టు అంతా బయటపడుతుంది.ప్రాజెక్టుల్లో రివైజ్డ్ ఎస్టిమేషన్ పెంచేశారు. సాధారణంగా ఆలస్యం వల్ల అంచనాలు పెరుగుతాయి. కానీ, కాళేశ్వరంలో మాత్రం టైమ్‌కే పని చేసినా అంచనాలు పెరగడం వెనుక అనేక అనుమానాలున్నాయి. దాదాపు 258 సార్లు అంచనాలు పెంచారని, ఘోష్ కమిషన్ వివరాలు రాబడుతోంది. కమిషన్ దూకుడుతో కొంతమంది అధికారులు ఉద్యోగం వదిలి వెళ్లేందుకు రెడీగా ఉన్నట్టు అధికార వర్గాల్లో తెగ మాట్లాడుకుంటున్నారు. తరతరాలు తిన్నా తరగని సొమ్మును వెనకేసుకున్నారని, అందుకే ముందే ఉద్యోగాన్ని వదిలేందుకు ప్రిపేర్ అయినట్టు భావిస్తున్నారు.

# లేబర్‌కోడ్‌లు రద్దు చేసేదాకా పోరాటం

**- మోడీ సర్కారు వెనక్కి తగ్గాల్సిందే**

**- రాష్ట్ర సర్కారు అసెంబ్లీలో తీర్మానం చేయాలి**

**: బ్లాక్‌డే నిరసన కార్యక్రమంలోకేంద్ర కార్మిక సంఘాల నేతలు**




హైదరాబాద్: లేబర్ కోడ్‌లను రద్దు చేసే దాకా మోడీ సర్కారుపై తమ పోరాటం కొనసాగుతుందని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల నేతలు నొక్కిచెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కి తగ్గాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌ల అమలు చేయబోమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని సెంట్రల్ లేబర్ కమిషనర్ ఆఫీస్ ఎదుట కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనక్‌ప్రసాద్, నాగన్న(ఐఎన్‌టీయూసీ), పాలడుగు భాస్కర్, జె.వెంకటేశ్, ఎస్వీ.రమ, పి.జయలక్ష్మి, వెంకటేశ్(సీఐటీయూ), వెంకటేశ్(ఏఐటీయూసీ),రెబ్బారామారావు(హెచ్ఎంఎస్),ఎమ్‌కే.బోస్ (టీఎన్‌టీయూసీ),ఎస్ఎల్.పద్మ(ఐఎఫ్‌టీయూ), శివబాబు(ఐఎఫ్‌టీయూ), మారన్న(బీఆర్‌టీయూ), అరుణక్క(ఐఎఫ్‌టీయూ), నాగేశ్వర్‌రావు(సీజీసీ), వెంకట్రామయ్య(బెఫి), భాను(ఫార్మారంగం), థామస్‌రెడ్డి(ఆర్టీసీ జేఏసీ), తదితర రంగాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేట్ సంస్థల ఒత్తిడితో కేంద్రంలోని మోడీ సర్కారు కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. లేబర్‌కోడ్‌లు కార్మికుల పాలిట ఉరితాళ్లుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. కోడ్‌లతో సమ్మె పెట్టుకునే హక్కు, పనిగంటలు, అక్రమ తొలగింపులు, మహిళా కార్మికుల హక్కులు, ఆరోగ్యం, సంక్షేమం, తదితర ప్రాథమిక హక్కులు హరించబడుతాయని వివరించారు. దీని ఫలితంగా లక్షలాది మంది కార్మికులు తమ ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదముందని వాపోయారు. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్‌తో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి వాటిని కార్పొరేట్లకు కట్టబెట్టే పనిలో మోడీ సర్కారు ఉందని విమర్శించారు. మన దేశం ఆర్థికంగా నిలదొక్కుకోవడంలోనూ, ప్రపంచ దేశాల ముందు సగర్వంగా తలెత్తుకునేలా చేయడంలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర మరువలేనిద న్నారు. అలాంటి వాటిని ఎలా నిర్వీర్యం చేస్తారని నిలదీశారు. ప్రభుత్వ బ్యాంకులు, ఎల్ఐసీ లాంటి బీమా సంస్థల వల్ల ప్రజాధనానికి భద్రత లభిస్తున్నదనీ, ఇప్పుడు వాటినీ నిర్వీర్యం చేసే పనికి కేంద్రం పూనుకున్న దని విమర్శించారు. కేంద్రం విధానాలను విడివిడిగా తిప్పికొట్టలేమనీ, దానికి ఐక్యపోరాటాలే సరైన మార్గమని నొక్కి చెప్పారు. కార్మిక ఐక్య పోరాటంలో ప్రజలనూ భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్క కార్మికుడూ తమ పోరాటంలో కలిసి రావాలని కోరారు.

# మాదాపూర్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత



మియాపూర్: ఆక్రమణలకు గురైన చెరువులు, నాలాలను పరిరక్షించడమే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రాకు ప్రభుత్వం ఇటీవలే కేబినెట్ భేటీలో చట్టబద్ధత కల్పించడంతో మరింత దూకుడుగా ముందుకెళ్తోంది. ఎలాంటి రాజకీయ ఒత్తిడులకు ఆస్కారం లేకుండా కమిషనర్ రంగనాథ్ డైరెక్షన్‌లో సంస్థ సైలెంట్‌గా తన పని తాను చేసుకుపోతోంది. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం రంగారెడ్డి జిల్లా మాదాపూర్ ప్రాంతంలోని అక్రమ కట్టడాలను అధికారులు కూల్చివేశారు. పార్కు స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టిన వారిపై కొరడా ఝుళిపించారు. ముందుగా కావూరి హిల్స్ నిర్మాణాలను ఒక్కొక్కటిగా తొలగించారు. అయితే, కూల్చివేతలకు ఆక్రమణదారులు అడ్డుకునే అవకాశం ఉండటంతో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా భారీగా పోలీసులను మోహరించారు.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కావూరి హిల్స్ కాలనీ అసోసియేషన్.. కాలనీలోని పార్క్ స్థలంలో ఓ స్పోర్ట్ అకాడమీకి షెడ్లు వేసి లీజుకు ఇచ్చింది. అయితే వాటి ద్వారా వచ్చిన డబ్బును వారు కాలనీ అభివృద్ధికి వినియోగిస్తున్నారు. పార్క్‌లో షెడ్లు వేయడంపై అక్కడున్న స్థానికులు కొందరు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని తొలగించాలని జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదు. ఇటీవలే స్థానికులు ఈ విషయాన్ని హైడ్రా దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం అధికారులు రంగంలోకి దిగి అక్రమంగా నిర్మించిన షెడ్లను కూల్చివేశారు. కావూరి హిల్స్ పార్క్ పేరిట నేమ్ బోర్డును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్థలాలను ఎవరు అక్రమించినా ఉపేక్షించేది లేదని అధికారులు హెచ్చరించారు. కాగా, పార్క్ స్థలాన్ని తాము 25 ఏండ్లకు గాను లీజుకు తీసుకున్నామని స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు తెలిపారు. గడువు ముగియక ముందే అన్యాయంగా తమ నిర్మాణాలను తొలగించారని ఆరోపించారు. ఇది ఇలా ఉండగా ఇన్నేండ్లు పార్కు స్థలాన్ని అబ్జర్వ్ చేసి ప్రయివేట్ వ్యక్తులకు లీజ్‌కివ్వడం ఏంటనీ పలువురు ప్రశ్నిస్తున్నారు. పార్కుల్లో కేవలం చెట్లను పెంచి మంచి వాతావరణాన్ని అందించాలి కానీ ఇలాంటి వ్యాపారాలు నిర్వహించడం సరికాదని పలు ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ లిస్ట్ పై క్లారిటీ....

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 4 నెలల కాలవ్యవధిలోనే 4,500 ఫోన్లు ట్యాప్ చేసినట్టు అధికారులు గుర్తించారు. అందులో 80 శాతానికి పైగా ఎయిర్‌టెల్ కస్టమర్లే ఫోన్లు ఉన్నట్టు తెలిసింది. ఎయిర్‌టెల్ సర్వీస్ ప్రొవైడర్‌కు సంబంధించిన డేటా మొత్తాన్ని ప్రణీత్ రావు ధ్వంసం చేశారు. కాంగ్రెస్‌కు చెందిన కీలక నాయకుల ఫోన్లను ట్యాప్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు 15 రోజుల ముందు నుంచి కాంగ్రెస్‌కు చెందిన 90 మంది ఫోన్లను ప్రణీత్ రావు ట్యాప్ చేశారు. అప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు, మిత్రులు, అనుచరుల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్టు బయటపడింది. ట్యాపింగ్‌కు పాల్పడిన సమాచారాన్ని మొత్తం కూడా ప్రణీత్ రావు ధ్వంసం చేశారు. టోటల్‌గా 340 జీబీల సమాచారాన్ని ఆయన ధ్వంసం చేసినట్టు తెలిసింది. ఈ ఫోన్ ట్యాపింగ్‌కు గుర్రైన వారి జాబితాలో బీజేపీ నాయకుడు ఈటెల రాజేందర్ పేరు కూడా ఉన్నది. ఈటెల రాజేందర్ ఫోన్‌తోపాటు ఆయన గన్‌మెన్, పీఆర్వో, సెక్యూరిటీ సిబ్బంది ఫోన్లు కూడా ట్యాపింగ్‌కు గురయ్యాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీలో ఇన్‌స్పెక్టర్‌గా చేసిన ప్రణీత్ రావు ప్రధాన నిందితుడిగా ఉన్నారు., ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమంతా.. ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు కనుసన్నల్లో జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో విచారణ ఎదుర్కొన్న భుజంగరావు, తిరుపతయ్య, ప్రణీత్ రావులు కీలక వివరాలు వెల్లడించారు. ట్యాపింగ్ చేసిన పరికరాలను, డేటాను ధ్వంసం చేసినట్టు ప్రణీత్ రావు తెలిపారు. ఇక ఈ వ్యవహారం గులాబీ బాస్ ఆదేశాలతో జరిగిందని, ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన ప్రభాకర్ రావు పకడ్బందీగా ఈ పని చేయించారని నిందితులు విచారణలో తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ చేయడానికి ఎస్ఐబీ అధికారుల్లో తమకు తెలిసిన.. తమకు నమ్మకస్తులైన అధికారులతో ఈ పనులు చేయించారని వివరించారు. ఇక ఫోన్ ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్న సమాచారాన్ని ఆధారంగా చేసుకుని బ్లాక్ మెయిలింగ్ కూడా చేశారని, బ్లాక్ మెయిలింగ్, ఎక్స్‌టార్షన్ కోసం కొందరు సీఐడీ అధికారులను ఉపయోగించినట్టు విచారణలో తేలింది. ముఖ్యంగా రాష్ట్ర ఎన్నికల సమయంలో ప్రత్యర్థి పార్టీల నాయకుల నుంచి డబ్బులను సీజ్ చేయడం, ముందస్తుగా సమాచారాన్ని తెలుసుకుని ఆ రూట్‌లో వెళ్లుతున్న డబ్బును పట్టుకోవడం వంటివి చేసినట్టు నిందిత అధికారులు దర్యాప్తులో పేర్కొన్నారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కాకమీదికి వచ్చినప్పుడు ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు ఇక్కడ లేరు. ఆయన వైద్య చికిత్స నిమిత్తం అమెరికా వెళ్లినట్టు సమాచారం ఇచ్చారు. త్వరలోనే తాను తిరిగి వస్తానని చెప్పారు. కానీ, ఆయన చెప్పిన సమయం గడిచినా రాలేదు. అక్కడి నుంచి హైకోర్టునూ ఆశ్రయించి అరెస్టు చేయకుండా రక్షణ కల్పించాలని కోరారు. కానీ, న్యాయస్థానం ఆయన విజ్ఞప్తిని తిరస్కరించింది. ముందుగా ఇక్కడికి వచ్చి విచారణ ఎదుర్కోవాలని సూచించింది. ఆ తర్వాత కూడా ప్రభాకర్ రావు తెలంగాణకు తిరిగి రాలేదు.ఆయనను స్వదేశానికి తీసుకురావడానికి ఇంటర్‌పోల్ ద్వారా రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో అసలు దోషులు ఎవరనేది తేలాలంటే ప్రభాకర్ రావును ఇండియాకు రప్పించాల్సిందే అనే అభిప్రాయానికి పోలీసులు వచ్చినట్టు తెలుస్తున్నది. ఆధారాలన్నింటినీ ధ్వంసం చేసిన నేపథ్యంలో ప్రభాకర్ రావును దర్యాప్తు చేయడం కీలకంగా మారింది. ఆయనను తిరిగి స్వదేశానికి రప్పించడానికి రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని, ఇందుకు సంబంధించిన పనుల్లో పోలీసులు మునిగిపోయినట్టు తెలిసింది.

# 'డబుల్' ఇండ్లను కేటాయించాలి

**- లబ్ధిదారుల ఆందోళన**



సూర్యాపేట: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తమకు డ్రా ద్వారా కేటాయించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారులు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ.. గతేడాది అక్టోబర్ 2న నాటి మంత్రి కేటీఆర్.. ఎన్నికల హడావుడిలో డబుల్ ఇండ్లకు డ్రా నిర్వహించారని, అప్పుడు ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని వాపోయారు.

మొత్తం 804 మంది లబ్ధిదారులు ఉన్నారని.. వీరిలో 50 మంది వికలాంగులున్నారని తెలిపారు. కానీ ప్రస్తుత అధికారులు తమకు ఇండ్లు పంపిణీ చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. పేదలమైన తమను ఇబ్బందులకు గురి చేయడం మానుకొని వెంటనే ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారుల సంఘం అధ్యక్షులు షేక్ నయీం, కమిటీ సభ్యులు ఎండీ రఫీ, ఉపేందర్, దుబ్బా సైదులు, గుండా వెంకన్న, మెగావత్ రవి, నసీర్ బాబా, హసీనా, ఆశ, బిక్షమ్మ, పావని, శారదా, నిలమ్మ, హుస్సేన్ బీ, పర్వీన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గ్రేటర్ కరీంనగర్ దిశగా అడుగులు

కరీంనగర్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ కార్పొరేషన్ గా మారనున్నది. కొత్తపల్లి మున్సిపాలిటీతో పాటు మరో ఆరు పంచాయతీలను కార్పొరేషన్ లో విలీనం చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 18 ఏళ్ల క్రితం మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్ గా మారిన కరీంనగర్ నగర పాలక సంస్థ మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో అడుగు ముందుకు వేస్తుంది. మున్సిపల్ కార్పొరేషన్ ను గ్రేటర్ కరీంనగర్ గా మార్చేందుకు సన్నాహాలు చేస్తుంది. కరీంనగర్ సమీపంలోని కొత్తపల్లి మున్సిపాలిటీతోపాటు మరో ఆరు గ్రామాలను కార్పొరేషన్ పరిధిలో విలీనం చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ కు సూచించారు.ఈ ప్రక్రియ పూర్తయితే త్వరలోనే గ్రేటర్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడటం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. నగరానికి ఆనుకొని ఉన్న కొన్ని గ్రామాలను గతంలో మినహాయించడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తిన క్రమంలో మంత్రి పొన్నం ఈసారి వివాదాలకు తావు లేకుండా రెండు మండలాల నుంచి గ్రామాలను విలీనం చేసేందుకు ప్రతిపాదనలు కోరడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది.నాలుగున్నర ఏళ్ల క్రితమే కొత్తపల్లి మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. తాజాగా గ్రేటర్ కరీంనగర్ ప్రక్రియలో భాగంగా కొత్తపల్లి మున్సిపాలిటీని కూడా విలీనం చేయాలని నిర్ణయించారని తెలుస్తోంది. కొత్తపల్లి మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలోని చింతకుంట, లక్ష్మిపూర్, మల్కాపూర్ గ్రామాలు, కరీంనగర్ రూరల్ పరిధిలోని బొమ్మకల్, దుర్శేడు, గోపాల్ పూర్ గ్రామాలను విలీనం చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. జిల్లా కలెక్టర్ నుంచి ప్రతిపాదనలు ప్రభుత్వానికి చేరిన వెంటనే వాటికి ఆమోదం లభించడంతో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ గా మారడం ఖాయమనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. 2005లో మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్ గా ఎదిగిన కరీంనగర్ నగరం గడిచిన రెండు దశాబ్దాల్లో శరవేగంగా విస్తరించింది. దీంతో చుట్టుపక్కల గ్రామాలన్నీ కూడా నగరంతో సమానంగా కలిసిపోయాయి. మౌలిక వసతులు లేక నగరాన్ని అనుకొని ఉన్న గ్రామాలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతుండటంతో గత ప్రభుత్వం 2020లో పరిసర పరిధిలోని ఎనిమిది గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేసింది. 3.50 లక్షల ఓటర్లు, సుమారు ఐదు లక్షల జనాభా కలిగి ఉన్న నగరంగా ఎదిగిన కరీంనగర్ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్మార్ట్ సిటీ పథకం కింద ఎంపిక కావడంతో సుమారు వేయి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో మరింత ప్రగతి సాధించింది.అయితే గతంలో జరిగిన విలీనం సమయంలో జరిగిన కొన్ని పొరపాట్లు, హైకోర్టు సూచనలు పరిగణనలోకి తీసుకొని పెండింగ్ లో పెట్టిన గ్రామాలను కార్పొరేషన్ పరిధిలో విలీనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే మంత్రి పొన్నం ప్రభాకర్ కు పలువురు కాంగ్రెస్ నేతలు విన్నవిస్తూ వచ్చారు. అన్ని అర్హతలు ఉన్నా కూడా విలీనం చేయకపోవడంతో కనీస మౌళిక వసతులకు దూరమవుతున్నామంటూ దృష్టికి తీసుకురాగా మంత్రి పొన్నం సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు నగరానికి 10 కిలోమీటర్ల పరిధిలోని ప్రాంతాలను కార్పొరేషన్ లో విలీనం చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ను కోరారు. 2015లో 50 డివిజన్లు ఉండగా.. 2020లో పలు గ్రామాల విలీనం తర్వాత డివిజన్ల సంఖ్య 60కి పెరిగింది. తాజాగా ఒక మున్సిపాలిటీ, అరు గ్రామాలను కూడా విలీనం చేయడం ద్వారా. డివిజన్ల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. కొత్తపల్లి మున్సిపాలిటీ పరిధిలో 10 వేల వరకు ఓటర్లు ఉండగా.. బొమ్మకల్ జనాభా 12 వేల వరకు ఓటర్లు ఉన్నారు. చింతకుంట పరిధిలో 8100 మంది ఓటర్లు, మల్కాపూర్, లక్ష్మిపూర్ పరిధిలో 4036 మంది ఓటర్లు, గోపాల్ పూర్ పరిధిలో 2633 మంది ఓటర్లు, దుర్శేడు పరిధిలో 3341 మంది ఓటర్లు ఉన్నారని తేలింది. 2020 జరిగిన మున్సిపల్ ఎన్నికల సమయంలో 2.72 లక్షల మంది ఓటర్లు కార్పొరేషన్ పరిధిలో ఉండగా.. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగి 3.50 లక్షల వరకు చేరింది. తాజాగా మరో 30 వేల పైచిలుకు ఓటర్లు నగర పరిధిలో చేరనుండటంతో డివిజన్ల సంఖ్య .. డివిజన్ల వారీగా ఓటర్ల జాబితా కూడా మార్పులుచేర్పులు జరిగే అవకాశం ఉంది. దీంతో ప్రస్తుత డివిజన్ల హద్దులు కూడా మారడం ఖాయమని తెలుస్తోంది. గతంలోనే డివిజన్ల స్వరూపంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమైన నేపథ్యంలో ఈసారైనా అధికారులు నిక్కచ్చిగా వ్యవహరించకపోతే మరోమారు అభాసుపాలు కావడం ఖాయమని తెలుస్తోంది.మున్సిపల్ కార్పొరేషన్ నుంచి గ్రేటర్ కరీంనగర్ గా మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయనే ప్రచారంతో నగర ప్రజలు స్వాగతిస్తున్నారు. రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాడు మంత్రిగా ఉన్న ఎమ్మెస్సార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వల్లే మునిసిపాలిటీ నుంచి కరీంనగర్ కార్పొరేషన్ స్థాయికి ఎదిగిందని, నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో తీసుకోవడంతో గ్రేటర్ కరీంనగర్ గా మారబోతుం దని కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడుతున్నారు.గతంలో నగరంతో పూర్తిగా కలిసిపోయినా కూడా బొమ్మకల్ గ్రామాన్ని విలీనం నుంచి మినహాయించడం వల్ల తీవ్ర విమర్శలు వచ్చాయని, మల్కాపూర్, చింతకుంట, లక్ష్మిపూర్ ప్రజలు కూడా విలీనానికి సిద్ధంగా ఉన్నా గతంలోనే పెండింగ్ పెట్టారని అందుకే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించి ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇచ్చి గ్రేటర్ కరీంనగర్ ను మరింత అభివృద్ధిపరచాలని తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన స్వాగతిస్తున్నామని పలువురు కార్పొరేటర్ లు అభిప్రాయపడుతున్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిలో ఉన్న గ్రామ పంచాయితీలను మున్సిపాలిటీని కరీంనగర్లో విలీనం చేయడం మంచిదే అంటున్నారు ప్రస్తుతం నగర పాలక సంస్థ పాలకవర్గం బిఆర్ఎస్ కు చెందిన నాయకులు. ప్రభుత్వాలు గ్రామ పంచాయితీల విలీనం తర్వాత, ఆ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు ఇవ్వకపోవడంతో విలీన ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారని అభిప్రాయపడుతు న్నారు. ప్రధానంగా తాగు నీరు సరఫరా, రోడ్లు, మురికి కాల్వల అభివృద్ధి, విద్యుత్ సౌకర్యం కల్పించక పోవడం తో విలీనం పట్ల ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతుందంటున్నారు. 1985 సంవత్సరంలో నగరంలో విలీనం అయిన రాంపూర్, రాంనగర్ ప్రాంతాల్లో ఇంకాసమగ్ర అభివృద్ధి జరగలేదని ప్రస్తావిస్తు అలాంటిపరిస్థితి రాకుండా చూడాలని కోరుతున్నారు.

# గర్భిణీలు,బాలింతలు పోషణ విలువలున్న ఆహార తినాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి**

జగిత్యాల: గర్భిణీలు, బాలింతలు పోషణ విలువలున్న ఆహార తినాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి –లక్ష్మణ్ ఆన్నారు.. సోమవారం శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని 12 వ వార్డులోని ఉప్పరపేట అంగన్వాడి సెంటర్లో నిర్వహించిన జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరై ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు పోషణ విలువలున్న ఆహార తినాలని, పౌష్టిక పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని అంగన్వాడీలకు సూచించారు.. తల్లి బిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ నక్క జీవన్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్స్, గర్భిణీ స్త్రీలు బాలింతలు, పాల్గొన్నారు.

# స్కిల్ వర్శిటీకి అనుబంధంగా పాలిటెక్నిక్, ఐటీఐలు

హైదరాబాద్: తెలంగాణలోని ఐటీఐ, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలలను 'స్కిల్ యూనివర్సిటీ' పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు అవసరమైన విధివిధానాలను సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పరిశ్రమల అవసరాల మేరకు పారిశ్రామిక శిక్షణ సంస్థల్లో సిలబస్‌ను అప్‌గ్రేడ్ చేయాలని సూచించారు. రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాలుగా మార్చనున్నారు. ఈ నేపథ్యంలో అవసరమైన సిబ్బంది కొరత లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఐటీఐలు లేని అసెంబ్లీ నియోజకవర్గాలు గుర్తించి నివేదిక ఇవ్వాలని, రాష్ట్రంలోని 100 నియోజకవర్గాల్లో ఐటీఐలు/ఏటీసీలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు. సిలబస్ అప్‌గ్రేడ్ చేసేందుకు నిపుణుల కమిటీ నియమించి, సూచనలు సలహాలు స్వీకరించాలని ఆయన ఆదేశించారు. అవసరమైతే నైపుణ్య యూనివర్సిటీ సహకారం తీసుకోవాలన్నారు. సమావేశంలో కార్మికశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

స్కిల్ యూనివర్సిటీ వీసీగా సుబ్బారావు..

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' వీసీ, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌తో సహా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, ఇతర నియామకాలపై తుది నిర్ణయానికి వచ్చారు. ఈ యూనివర్సిటీలో భాగస్వాములయ్యే పారిశ్రామికవేత్తలను గుర్తించడంతో పాటు అంతర్జాతీయ సంస్థలకు తగ్గట్లుగా యువతలో 'స్కిల్స్' మెరుగుపరిచేందుకు అవసరమయ్యే చర్యలపై విధానపరంగా పలు నిర్ణయాలను ప్రభుత్వం ఇప్పటికే తీసుకుంది. ఈ ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా కేంద్ర ప్రభుత్వంలో ప్రిన్సిపల్ ఎకనమిక్ అడ్వయిజర్‌గా పదవీ విరమణ చేసిన వి.ఎల్.వి.ఎస్.ఎస్.సుబ్బారావు పేరును ఖరారు చేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు త్వరలో వెలువడనున్నాయి. ఇండియన్ ఎకనమిక్ సర్వీసుకు చెందిన సుబ్బారావు సుమారు మూడున్నర దశాబ్దాల పాటు కేంద్రంలో ఆర్థిక, గ్రామీణాభివృద్ధి, పెట్రోలియం-నేచురల్ గ్యాస్, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎం.ఎస్.ఎం.ఇ), వాణిజ్యం, మానవవనరులు ఇలా పలు విభాగాల్లో పనిచేశారు. ఉన్నత విద్యావిభాగంలో అదనపు కార్యదర్శిగా పనిచేసినప్పుడు స్కిల్ కౌన్సిల్ ఇన్‌ఛార్జిగా ఆ రంగంలో కృషి చేశారని, అందుకే ప్రిన్సిపల్ ఎకనమిక్ అడ్వయిజర్‌గా పదవీ విరమణ చేసిన ఈయనను వీసీగా నియమించాలని నిర్ణయం తీసుకొన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. స్కిల్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌లో ఛైర్మన్‌తో సహా 15 మంది సభ్యులుగా ఉండే అవకాశం ఉంది. ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రను ఇప్పటికే ఛైర్మన్‌గా ఎంపియచేసని సంగతి తెలిసిందే. ఇక కో-ఛైర్మన్‌గా ఎం.శ్రీనివాస.సి.రాజును నియమించారు. సభ్యులుగా టీంలీజ్‌కు చెందిన మనీష్ సభర్వాల్, సంజీవ్ బిక్ చందాని(ఇన్ఫోఎడ్జ్), కల్లం సతీశ్ రెడ్డి(రెడ్డి లేబొరేటరీస్), సుచిత్ర ఎల్ల(భారత్ బయోటెక్), ఎం.ఎం.మురుగప్పన్(మురుగప్ప గ్రూప్), కేపీకృష్ణన్(కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి), వగిడిపాటి దేవయ్య(ఫిలాంత్రపిస్ట్)తో పాటు ఎక్స్ అఫిషియో సభ్యులుగా వీసీ, ఇద్దరు డీన్‌లు, పరిశ్రమలు, విద్య, ఆర్థికశాఖ కార్యదర్శులు ఉంటారని తెలిసింది. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, అకడమిక్ కౌన్సిల్ కూడా ఉంటాయి.

మూడేళ్లలో 18 విభాగాలు..

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న ఈ 'స్కిల్ యూనివర్సిటీ;లో మూడు దశల్లో 18 రంగాలకు చెందిన విభాగాల్లో యువతకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

? మొదటిదశలో ప్రధానంగా ఈ-కామర్స్, హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్ ఉ లైఫ్ సైన్సెస్, యానిమేషన్-విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్, కన్‌స్ట్రక్షన్ రంగాలకు చెందిన స్కూళ్లు ప్రారంభించనున్నారు.

? ఇక రెండోదశలో ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, తర్వాత డిజిటల్ డిజైన్, ఎలక్ట్రానిక్స్-సెమీ కండక్టర్స్ మొదలైనవి ఉన్నాయి. మొదటి దశలో రెండువేల మందికి శిక్షణతో ప్రారంభించి రెండో దశలో 10 వేల మంది, మూడో దశలో 20 వేల మందికి పెంచాలన్నది లక్ష్యం. కోర్సును బట్టి శిక్షణ 3 నెలల నుంచి ఏడాది వరకు ఉంటుంది.

రిజర్వేషన్ల ప్రకారమే ప్రవేశాలు..

రాష్ట్ర యువతకు ఉపాధి పొందడానికి ఈ స్కిల్ యూనివర్సిటీ ఎంతగానో ఉపయోగపడుతుందని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల మాదిరిగానే.. ఇందులోనూ రిజర్వేషన్ల వ్యవస్థను పాటిస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు బోధన రుసుములు ఇస్తామన్నారు. ఇతరులకు ఫీజు తగ్గించే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. గతంలో కొన్ని ప్రైవేటు వర్సిటీలు ఏర్పాటు చేసినా.. వాటిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు రిజర్వేషన్లు కల్పించలేదు. కొద్దిమంది కోసం వర్సిటీలను ధారాదత్తం చేశారు. అన్ని వర్గాలకు ఉపయోగపడేలా అన్ని అంశాలను మా ప్రభుత్వం బిల్లులో పొందుపరిచింది. ఎస్సీ, ఎస్టీలతో పాటు ఓబీసీలు, మైనారిటీలకు పాలకమండలిలో సభ్యులుగా అవకాశం కల్పిస్తామని తెలిపారు

# పైన కేఫ్...... లోపల హుక్కా సెంటర్

హైదరాబాద్: పైకి బోర్డు మాత్రమే చిలాక్స్ కేఫ్ అని చూపిస్తూ.. లోపల గుట్టు చప్పుడు కాకుండా హుక్కా దందా చేస్తున్న నిర్వాహకులను పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఒకప్పుడు హుక్కా అంటే బంజారాహిల్స్, జూబ్లిహిల్స్, మాదాపూర్, హైటెక్ సిటీ వంటి రిచ్ ఏరియాల్లో గుట్టు చప్పుడు కాకుండా సీక్రెట్‌గా బడా బాబులకు మాత్రమే యాక్సెస్ ఉండేవి. కానీ, రోజురోజుకూ మారుతున్న కాలానుగుణంగా గంజాయితో పాటు హుక్కా సెంటర్లు పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో గల్లీగల్లీకి హుక్కా కల్చర్ విస్తరించిపోయింది. పోలీసులు పలుమార్లు దాడులు నిర్వహించి కేసులు పెట్టినా తగ్గడం లేదు. ఏకంగా కొంతమంది నిర్వాహకులు పైకి బోర్డు మాత్రం వేరేది తగిలించి లోపల హుక్కా సెంటర్లు నిర్వహిస్తున్నారు. తాజాగా, హైదరాబాద్‌లోని వనస్థలిపురంలో ఓ కేఫ్ సెంటర్‌పై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పోలీసులకు నమ్మలేని నిజాలు బయటపడ్డాయి. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలాక్స్ కేఫ్‌పై పోలీసులు దాడులు నిర్వహించారు. గుట్టు చప్పుడు కాకుండా హుక్కా నడుపుతున్న నిర్వాహకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గతంలోనూ రెండు సార్లు హుక్కా నడుపుతూ దొరిక్కినట్లు పోలీసులు వెల్లడించారు.

# గోదావరి వరదలకు కుంగిన కాకతీయుల నాటి దేవాలయం

ఖమ్మం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలానికి ఎగువన కురిసిన భారీ వర్షాలకు గోదావరి నది ఉదృతంగా ప్రవహించడంతో గోదావరి మధ్యలో 13వ శతాబ్దంలో కాకతీయులు నిర్మించిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం కోతకి గురైంది బీటలు బారి శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడ ప్రతి సంవత్సరం శివరాత్రి రోజున వీరభద్రుడి కళ్యాణం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతోంది. వీరభద్ర స్వామి కళ్యాణానికి పొరుగు రాష్ట్రాలైన చత్తీస్ గడ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుండి గిరిజనులు, గిరిజనేతరులువేలాది గా తరలి వస్తారు. ఈ యొక్క వీరభద్రుని ఆలయానికి మరమ్మత్తులు చేయించి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# హైడ్రా.... ప్లస్ అవుతుందా... మైనస్ అవుతుందా..?

హైదరాబాద్: హైదరాబాద్ మహానగరం, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెరువులను, కుంటలను, నాలాలను, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసింది. దీనికి సీనియర్ ఐపీఎస్ రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మించిన వారి గుండెల్లో హైడ్రా దడ పుట్టిస్తోంది. హైడ్రా వ్యవస్థ ఏర్పాటు నుంచే దూకుడుగా వెళ్తోంది. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. ఇప్పటివరకు అలా.. వందలాది నిర్మాణాలను కూల్చివేయగా.. ప్రభుత్వానికి వెయ్యి ఎకరాలకు పైగా భూమిని రికవరీ చేశారు. పేద, ధనిక అనే తేడా లేకుండా అందరినీ ఒకే తీరులో చూస్తే అక్రమ కట్టడాలు కనిపిస్తే వాటిని కూల్చుతూ ముందుకు సాగుతోంది. ఇప్పటివరకు ఎలాంటి సిబ్బంది, ఎలాంటి అధికారాలు లేనప్పటికీ హైడ్రా ఓ స్థాయిలో దూసుకుపోయింది. తాజాగా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హైడ్రాకు మరింత బలాన్ని చేకూర్చింది. నిన్నటి కేబినెట్‌లో హైడ్రాకు అడిషనల్ పవర్స్ ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. దాంతో ఇప్పటికే ఎక్కడా తగ్గకుండా దూసుకెళ్తున్న హైడ్రా.. కేబినెట్ నిర్ణయంతో తన దూకుడును మరింత పెంచనుంది. ఇప్పుడు దానికి విస్తృత అధికారాలతో పాటు చట్టబద్ధతను కూడా ఇచ్చారు. చెరువులతోపాటు గ్రేటర్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను తొలగించే వరకూ హైడ్రాకు విశేష అధికారాలు అలానే ఉంటాయని కేబినెట్ స్పష్టం చేసింది. అయితే.. కేబినెట్‌లో మరో నిర్ణయం తీసుకున్నారు. హైడ్రా పరిధిని ఔటర్ రింగ్ రోడ్డు లోపల 27 అర్బన్, లోకల్ బాడీలకు విస్తరించింది. 51 గ్రామపంచాయతీలను కూడా కోర్ అర్బన్‌లో విలీనం చేస్తూ నిర్ణయం తీసకున్నారు. అలాగే.. ఇప్పటివరకు కేవలం ఒక్క కమిషనర్ రంగనాథ్ మాత్రమే అన్నీతానై ఇదంతా నడిపించారు. కానీ.. తాజాగా ప్రభుత్వం అదనంగా సిబ్బందిని కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి హైడ్రా ఆపరేషన్స్ కోసం 150 మంది అధికారులతోపాటు 964 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బందిని కేటాయించారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. హైడ్రా ఏర్పాటు నుంచి రేవంత్ రెడ్డి సర్కార్ పలు విమర్శలు, పలు ప్రశంసలు ఎదుర్కొంటోంది. హైడ్రా ఆపరేషన్స్ బాగుందని చాలా వరకు వినిపిస్తుండగా.. మరికొంత మంది నుంచి మాత్రం పేదల కడుపు కొట్టడానికే హైడ్రా తెచ్చారనే విమర్శలు వచ్చాయి. అయితే.. చాలా జిల్లాల నుంచి కూడా హైడ్రాను తమ జిల్లాల్లోనూ ఏర్పాటు చేయాలనే డిమాండ్ వినిపించింది. అటు పొరుగు రాష్ట్రమైన ఏపీ నేతల నుంచి కూడా హైడ్రా పై ప్రశంసలు వచ్చాయి. అందులోభాగంగానే తాజాగా.. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాకు విశేషాధికారాలు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే.. ఈ నిర్ణయంతో రేవంత్ రెడ్డి సర్కారుకు ప్లస్ కానుందా..? మైనస్ కానుందా..? అనే చర్చ సైతం జోరుగా నడుస్తోంది. పొలిటికల్ లీడర్లు హైడ్రాను ముందు నుంచీ వ్యతిరేకిస్తూ వస్తున్నారు. అటు బీఆర్ఎస్, ఇటు బీజేపీ సైతం హైడ్రాపై అసంతృప్తితోనే ఉన్నాయి. పర్మిషన్లు తీసుకున్న వారి ఇళ్లను ఎలా కూల్చివేస్తారంటే నిలదీస్తున్నారు. వీటన్నింటి నేపథ్యంలో ముందు ముందు హైడ్రా పనితీరు ఇంకా ఎలా ఉండబోతోంది..? వచ్చిన అధికారాలను ఎలా వినియోగించుకోబోతోందో అని ఆసక్తి నెలకొంది.

ఎవరేమనుకున్నా...

హైదరాబాద్ డిజాస్టర్ అండ్ రెస్పాన్స్ అస్సెట్స్ ఏర్పాటుతో చెరువులు, నాలాలు, కుంటలు ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను ఇప్పటికే అనేకమైన వాటిని కూల్చివేసింది. అయితే ఇంకా వందకు పైగా ఫిర్యాదులు హైడ్రా వద్ద ఉన్నాయి. ముఖ్యమైన భవనాలను నిర్మించి అక్కడ వ్యాపారాలు, విద్యాసంస్థలు నిర్వహిస్తున్నారు. కొన్ని చోట్ల ఆసుపత్రులు కూడా నిర్వహిస్తుండటంతో వాటిని కూడా కూల్చాలని రేవంత్ రెడ్డి హైడ్రా అధికారులను ఆదేశించారు. 169 మంది అదనపు సిబ్బందిని హైడ్రాకు కేటాయించడం వెనక కూడా రానున్న కాలంలో హైదరాబాద్ నగరంలో కూల్చివేతలు మరింతగా ఉంటాయాన్న సంకేతాలు పంపినట్లయింది. అసెంబ్లీ సమావేశాల్లో కూడా హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ ఆర్డినెన్స్ ను తెచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే అనేక కూల్చివేతలను చేపట్టి యాభై ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్న హైడ్రా రానున్న కాలంలో మరింత స్పీడ్ పెంచే విధంగా అడుగులు వేయనున్నట్లు అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. రాజకీయ నేతల ఆక్రమణలను కూల్చివేతలను త్వరలో ప్రారంభిస్తారని తెలిసింది. విద్యాసంస్థలను మాత్రం ఏ ఏడాది వేసవి సెలవుల్లో కూల్చివేతలను చేపట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. మధ్యలో అయితే విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడి విద్యాసంవత్సరం నష్టపోయే అవకాశముందని, తల్లిదండ్రుల నుంచి వ్యతిరేక వస్తుందని భావించి కొంత వెనకడుగు వేసింది. ఈ లోపు న్యాయస్థానంలో వేసిన కేసుల విషయంలోనూ హైడ్రా కొంత సమాచారం ఇచ్చి క్లియర్ చేసుకోవాలని భావిస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాలు కూడా ఉండటంతో కొంత విరామమిచ్చిన హైడ్రా చట్టపరంగా అన్ని క్లియర్ చేసుకున్న తర్వాతనే ముందుకు వెళ్లాలని రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు తెలిసింది. ఇప్పటికే న్యాయపరమైన చిక్కులు తొలగించేందుకు న్యాయనిపుణులతో హైడ్రా అధికారులు చర్చిస్తున్నారు

# హైడ్రాతో భయపడుతున్న ప్రజలు

హైదరాబాద్: కూకట్పల్లి నల్ల చెరువులో నిన్న హైడ్రా కూల్చివేతల పై స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం, ఆదివారం వస్తుందంటే హైదారాబాద్ లో ప్రజలు భయంతో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, హైడ్రా కమిషనర్ వ్యాఖ్యలకు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. హైడ్రా కూల్చివేతలు చేసాక డెబ్రిస్ తీసివేయకుండా, చెత్తను జమ చేస్తున్నారని, వాటిని తీయకుండా చెరువును ఏ విధంగా కాపాడుతారని ప్రశ్నించారు. నల్ల చెరువులో నిన్న కూల్చివేతలు చేపట్టిన స్థలం పట్టదారులకు చెందిందని, పట్టాదారులకు ఏ విధమైన న్యాయం చేయనున్నారని, చెరువులలో పట్టాలు ఉన్న వారికి నష్ట పరిహారం చెల్లించి, ఆ స్థలాన్ని ప్రభుత్వం తీసుకోని చెరువులను కాపాడుతూ అభివృద్ధి చేయాలని సూచించారు. నిన్న షెడ్లు కూల్చివేస్తున్న సమయంలో అక్కడ ఉంటున్న వారికి కనీసం వారి సామాన్లను తరలించేందుకు సైతం సమయం ఇవ్వకపోవడం దురదృష్టకరమని, హైడ్రా విధి విధానాలను స్పష్టం చేయాలి. రాత్రి నోటీసులు ఇచ్చి, ఉదయాన్నే కూల్చి వేస్తే అక్కడ ఉంటున్న వారి పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. నిన్న కూల్చివేతలలో నష్టపోయిన వారికి నష్ట పరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని కోరారు. శనివారం ఆదివారం హైడ్రా కూల్చివేతల పేరుతో హైడ్రామా చేస్తున్నారని అన్నారు. కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా నిన్న కూల్చివేతలు చేపట్టారని, ప్రజలను సంక్షేమ పథకాల నుండి దారి మళ్లించేందుకు హైడ్రా కూల్చివేతలు చేస్తున్నారని మాధవరం కృష్ణారావు ఆరోపించారు.

# ఇప్పుడు కాకపోతే ఎప్పుడు

## కేసీఆర్ వ్యూహాత్మక మౌనంపై చర్చ

మెదక్: కేసీఆర్ నోటి నుంచి వచ్చే మాటలు తూటాల్లా పేలుతాయి. ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెట్టిస్తాయి. అచ్చమైన తెలంగాణ మాండలికంతో చేసే కామెంట్స్ ముచ్చెమటలు పట్టిస్తాయి. అన్నింటికీ మించి తెలంగాణ ప్రజలకు నచ్చుతాయి. కానీ ఆ మాటలు వినబడి దాదాపు ఐదు నెలలు కావస్తోంది. ఆయన కనిపించడం లేదు. ఆయన మాట వినిపించడం లేదు. కారణం ఏంటి? కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని భావిస్తున్నారా? లేకుంటే వ్యూహాత్మకమా? ఇప్పుడు తెలంగాణ పొలిటికల్ లో ఇదే ఆసక్తికరమైన చర్చ. తెలంగాణ రాకముందు ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో కేసీఆర్ తన ప్రసంగాలతో రాష్ట్ర ప్రజానీకాన్ని ఆకట్టుకోగలిగారు. ఆయన సభలో మాట్లాడబోతున్నారంటే అందరూ టీవీల ముందు కూర్చునే పరిస్థితి ఉండేది. అలా.. ఉద్యమం చేసే చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టగలిగారు. ఇక రాష్ట్రం ఏర్పాటు నుంచి దశాబ్దకాలం పాటు ఆయన పార్టీకి తిరుగులేకుండా పోయింది. ఏ ఎన్నిక వచ్చినా కూడా గులాబీ జెండానే రెపరెపలాడింది. అటు.. ప్రభుత్వంలోనూ తిరుగులేని నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగారు. దశాబ్ద కాలం పాటు అటు పార్టీలోనూ.. ఇటు ప్రభుత్వంలోనూ ఆయన చెప్పిందే నడిచింది. దశాబ్ద కాలం పాటు ముఖ్యమంత్రిగా కొనసాగిన కేసీఆర్.. మొన్నటి ఎన్నికల్లో అనూహ్యంగా పదవి కోల్పోవాల్సి వచ్చింది. దాంతో అప్పటి నుంచి ఆయన ప్రజల్లోకి వచ్చిన దాఖలాలు లేవు. ఆయనకు సంబంధించిన ఫామ్‌హౌజ్‌లోనే కాలం గడుపుతున్నారు. నేతలతో సమీక్షలైనా.. ఎవరైనా కలవాలన్నా.. అంతా అక్కడే. అంతే తప్పితే ఇంతవరకు బయట కనిపించ లేదు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా కూడా ఒకటే చర్చ జరుగుతోంది. కేసీఆర్ మళ్లీ ఎప్పుడు ప్రజల్లోకి వస్తారా..? అని. అయితే.. రాజకీయ చాణక్యుడిగా పేరున్న కేసీఆర్.. ఇలా ప్రజల్లోకి రాకుండా ఉండిపోవడం పైనా పలు కారణాలు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇదంతా ఆయన రాజకీయ చతురతలో భాగమేనని ఆయన అభిమానులు అంటున్నారు. మరోవైపు.. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి పది నెలలు కావస్తోంది. ఇచ్చిన హామీలను ఆ పార్టీ అమలు చేయడం లేదని బీఆర్ఎస్ నేతలు చాలా సందర్భాల్లో ఆరోపిస్తూ వచ్చారు. రైతులకు ఇచ్చిన హామీలను సగం వరకే తీర్చారని, ప్రజల హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని అంటున్నారు. అయితే.. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలపైనా ఇంతవరకు కేసీఆర్ మాట్లాడలేదు. ముందు నుంచీ సైలెంటుగానే ఉండిపోయారు. రైతు బంధు, రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిదంటూ పెద్ద ఎత్తున విమర్శలు వచ్చినా.. కేసీఆర్ మాత్రం ఎలాంటి ప్రకటన చేయలేదు. సీనియర్ నేతగా, ముఖ్యమంత్రిగా చేసిన అనుభవంతో తమ ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరినప్పటికీ కేసీఆర్ మౌనంగానే ఉండిపోయారు. కాంగ్రెస్ కొలువుదీరినప్పటి నుంచి బీఆర్ఎస్ హయాంలో జరిగిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలుగులోకి తీసుకొస్తోంది. వాటిని మీద విచారణలు నడుస్తున్నాయి. ఆ విచారణ పూర్తయ్యే వరకు ఇలా సైలెంటుగా ఉండిపోవడమే మంచిదని ఆయన భావిస్తున్నారా..? అనే టాక్ సైతం నడుస్తోంది. ఇప్పటికే కాళేశ్వరంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ రిటైర్డు జస్టిస్‌తో విచారణ చేపట్టింది. అలాగే జీఎస్టీ స్కామ్ పైనా విచారణ జరుగుతోంది. ఇంకా గొర్రెల స్కీమ్‌పైనా ఆరోపణలు వచ్చాయి. ఇటీవల మరో మంత్రి.. మిషన్ భగీరథలోనూ రూ.20వేల కోట్ల అక్రమాలు జరిగాయంటూ ఆరోపించారు. అయితే.. ఎంతసేపూ ప్రభుత్వం బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచాలని ప్రయత్నిస్తున్న తరుణంలో వాటికి దీటైన బదులివ్వా లని కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లోనే ఉండి వ్యూహరచన చేస్తున్నారని ఆయన అనుచరులు చెప్తున్నారు. మరికొద్ది రోజుల్లోనే ప్రజాక్షేత్రంలోకి అడుగు పెడుతారని అంటున్నారు. మరోవైపు.. ఆయన రాకకోసం కింది స్థాయి కార్యకర్తల నుంచి మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు అంతా కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. అలాగే.. పార్టీలకతీతంగా ఉన్న అభిమానులు సైతం ఆయన తొరగా బయటకు రావాలని ఆకాంక్షిస్తున్నారు.

# ఈనెల 28న జరుగు జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**రాజీమార్గం రాజమార్గం**

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

సిద్దిపేట: సమయాన్ని డబ్బులను ఆదాచేసుకోవాలి కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము, రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లేనని కరీంనగర్ పోలీసు కమిషనర్ బి అనురాధ అన్నారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది.

28-09-2024 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

ప్రజావాణి ఫిర్యాదులు 56

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి తో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 56, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్,గౌతమ్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**